ONE PERSON CAN MAKE DIFFERENCE
B.K. YADAV FOUNDATION

# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

బుధవారం,
నవంబర్ 13, 2024

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-

# బీజేపీ, బీఆర్ఎస్ కుమ్మక్కు

**'ద ఇండియన్ ఎక్స్‌ప్రెస్ అడ్డా' కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు**

**రాష్ట్రంలో పరస్పర అవగాహనతో ముందుకెళ్తున్నాయి**

**కొన్నిసార్లు ప్రత్యక్షంగా, మరికొన్ని సందర్భాల్లో పరోక్షంగా సహకరించుకుంటున్నాయి**

**ఓ అవినీతి కేసులో కేటీఆర్ విచారణకు అనుమతి కోరితే గవర్నర్ కార్యాలయం పెండింగ్‌లో పెట్టింది**

**'నియోజకవర్గాల పునర్విభజన'పై కేంద్రం కమిషన్ ఏర్పాటు చేయాలన్న సీఎం**



న్యూఢిల్లీ: రాష్ట్రంలో బీజేపీ, బీఆర్ఎస్‌లు పరస్పర అవగాహనతో ముందుకెళ్తున్నాయని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. కొన్ని సందర్భాల్లో ప్రత్యక్షంగా, మరికొన్ని సందర్భాల్లో పరోక్షంగా రెండు పార్టీలూ సహకరించుకుంటున్నాయని చెప్పారు. 'అవినీతికి సంబంధించిన ఓ కేసులో కేటీఆర్‌ను 17 (ఎ) కింద విచారించేందుకు రాష్ట్ర అవినీతి నిరోధక విభాగం.. గవర్నర్ అనుమతి కోరింది. కానీ గత 15 రోజులుగా గవర్నర్ కార్యాలయం దీన్ని పెండింగ్‌లో పెట్టింది. ఇదే సమయంలో కేటీఆర్ ఢిల్లీ వచ్చి కేంద్ర మంత్రులను కలిశారు. దీన్నెలా చూడాలి? ఏసీబీ విచారణ భయంతోనే ఆయన ఢిల్లీ వచ్చారు. కేంద్రం కూడా గవర్నర్‌ను పిలిపించిందని అంటున్నారు. అదెంతవరకు నిజమో తెలియదు. మరోపక్క మహారాష్ట్రలో బీఆర్ఎస్ పార్టీని బలోపేతం చేసి, అభ్యర్థులను బరిలో నిలుపుతామన్న కేసీఆర్ ఎందుకు నిలపలేదు? మహారాష్ట్ర వైపు ఎందుకు కన్నెత్తి చూడటం లేదు? మోదీకి వ్యతిరేకంగా ఒక్క ప్రకటన ఎందుకు చేయలేదు? తెలంగాణకు మద్దతుగా నిలిచిన శరద్ పవార్ పార్టీకి మద్దతుగా అయినా ఒక్కపని ఎందుకు చేయలేదు?..'సీఎం నిలదీశారు. మంగళవారం సాయంత్రం ఢిల్లీలో నిర్వహించిన 'ద ఇండియన్ ఎక్స్‌ప్రెస్ అడ్డా'కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.

**జనాభా ఆధారంగా నిధుల పంపకాలా?**

'దక్షిణాది రాష్ట్రాలపై ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం శీతకన్ను వేస్తోంది. దక్షిణాది రాష్ట్రాల ఆదాయంతో కేంద్రం నడుస్తున్నా.. ఆ రాష్ట్రాలను మాత్రం చిన్నచూపు చూస్తోంది. కేంద్రం నుంచి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, కేరళ, తమిళనాడు రాష్ట్రాలకు వస్తున్న నిధుల్లో కోత స్పష్టంగా కనిపిస్తోంది. ఇటువంటి సంకుచిత దృష్టి దేశానికి మంచిది కాదు. తెలంగాణ నుంచి ఒక రూపాయి దేశానికి చెల్లిస్తే కేంద్ర ప్రభుత్వం నుంచి 40 పైసలు మాత్రమే వెనక్కి వస్తున్నాయి. అదే సమయంలో బిహార్ రూపాయి ఇస్తే రూ.7.06, ఉత్తర్‌ప్రదేశ్ రూపాయి ఇస్తే రూ.2.73 పొందుతున్నాయి. మహారాష్ట్ర, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడులకు మోదీ మద్దతు ఇస్తే ప్రతి రాష్ట్రం ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థను తయారు చేయగలదు. కుటుంబ నియంత్రణ చేయాలని ఒత్తిడి పెట్టిన కేంద్ర ప్రభుత్వం.. ఇప్పుడు జనాభా ఆధారంగా నిధుల పంపకాలు ఎలా చేస్తుంది? మరోవైపు ప్రస్తుత జనాభా ఆధారంగా లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన చేస్తే దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుంది. అందువల్ల 1971 జనగణన ఆధారంగానే లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన చేయాలి. నియోజకవర్గాల పునర్విభజనకు అవసరమైన టరమ్స్ ఆఫ్ రిఫరెన్స్ (సూచన నిబంధనలు) కోసం కేంద్రం ఒక కమిషన్ ఏర్పాటు చేయాలి..'అని రేవంత్‌రెడ్డి డిమాండ్ చేశారు.



# అమృత్ టెండర్లలో సీఎం భారీ అవినీతి!: కేటీఆర్

**ఆఫీస్ ఆఫ్ ప్రాఫిట్ నిబంధన ఉల్లంఘనకు పాల్పడ్డారు: కేటీఆర్**

**బావమరిది సృజన్ రెడ్డి కంపెనీకి రూ.1,137 కోట్ల పనులను అప్పగించారు..**

**విచారణ జరిపి టెండర్లను రద్దు చేయాలి.. రేవంత్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలి**

**కేంద్ర మంత్రి ఖట్టర్‌కు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఫిర్యాదు**

న్యూఢిల్లీ: అమృత్ పథకం టెండర్లలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి భారీస్థాయిలో అవినీతికి పాల్పడ్డారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ తీవ్రస్థాయిలో ఆరోపించారు. ఆఫీస్ ఆఫ్ ప్రాఫిట్ నిబంధనను ఉల్లంఘించి తన బావమరిది సృజన్ రెడ్డికి చెందిన కంపెనీకి రూ.1,137 కోట్ల విలువ చేసే పనులను అప్పగించారన్నారు. కేవలం సీఎం బావమరిది అనే ఒకే ఒక్క అర్హతతో ఇంత పెద్దఎత్తున పనులను కట్టబెట్టారని మండిపడ్డారు. ఈ మొత్తం వ్యవహారంలో సీఎం రేవంత్ రెడ్డి కీలకంగా వ్యవహరించి అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని విమర్శలు సంధించారు.



**లగచర్ల, రోటిబండ, పులిచర్లకుంట తండాల్లో**

# టెన్షన్ టెన్షన్

**అర్ధరాత్రి గ్రామాలను చుట్టుముట్టిన300 మంది పోలీసులు**

**50 మంది రైతులు, యువకుల అరెస్టు.. ముందే తండాలు వదిలివెళ్లిన కొందరు**

**రాత్రంతా బిక్కుబిక్కుమంటూ గడిపినమహిళలు, చిన్నారులు, వృద్ధులు**

**ఉదయం 8 గంటలకల్లా 3 గ్రామాలూ ఖాళీ**

కొడంగల్: కలెక్టర్‌పై జరిగిన దాడితో రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం రేపిన వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం లగచర్లతో పాటు మరో రెండు గ్రామాల్లో సోమవారం రాత్రి భయానక వాతావరణం నెలకొంది. మంగళవారం ఉదయానికల్లా మూడు గ్రామాలూ నిర్మానుష్యంగా మారిపోయాయి. ఇక్కడ ఫార్మా సిటీ ఏర్పాటును వ్యతిరేకిస్తున్న స్థానికులు భూ సేకరణ సమావేశానికి

- మిగతా 2వ పేజీలో

**పెద్దపల్లి వద్ద గూడ్స్ ప్రమాదం:**

# కాజీపేట-బలార్ష రూట్‌లో ఆగిన రైళ్లు!

**ఢిల్లీ- చెన్నై మార్గంలో నిలిచిపోయిన రైళ్లు..**

**రాఘవాపూర్-రామగుండం మధ్యలో ప్రమాదం**





# అభివృద్ధికి బ్రేకులు వేయడంలో పీహెచ్‌డీ

**ప్రతిపక్షాలపై ప్రధాని నరేంద్ర మోదీ ఆగ్రహం**

**కాంగ్రెస్ రిజర్వేషన్ల వ్యతిరేక పార్టీ అని ధ్వజం**

**మహారాష్ట్రలో మోదీ ఎన్నికల ప్రచారం**

# కొత్తగా నాలుగు డ్రగ్ టెస్టింగ్ ల్యాబ్‌లు

**హైదరాబాద్‌లో ఉన్న ల్యాబ్ ఆధునీకరణ**

**ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ వెల్లడి**

**ఫార్మా కంపెనీలు, దుకాణాల్లోవిస్తృత తనిఖీలకు ఆదేశం**

2లో



# సైతాన్ సైన్యానికి నేత జగన్

అమరావతి: ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల.. వైసీపీ సోషల్ మీడియాను సైతాన్ సైన్యంతో పోల్చారు. ఈ సైతాన్ సైన్యానికి నాయకుడు జగన్మోహన్‌రెడ్డేనని అన్నారు. 'సోషల్‌మీడియాలో అసభ్యంగా పోస్టులు చేసిన విషనాగులను పట్టుకుటున్నారు. వాటిని పెంచుతున్న అనకొండను కూడా పట్టుకోవాలి' అని పరోక్షంగా జగన్‌ను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. సోషల్ మీడియాలో తనపై తప్పుడు ప్రచారం చేయించింది జగన్మోహన్ రెడ్డేనని షర్మిల కుండబద్దలు గొట్టారు. మహిళలపైనా, అమ్మ, చెల్లెళ్లపైనా వికృతంగా పోస్టులు పెడుతుంటే ఆపలేదంటే.. వాటి వెనుక జగన్ ఉన్నట్టేకదా అని ప్రశ్నించారు. మంగళవారం విజయవాడ ఆంధ్రరత్న భవన్‌లో షర్మిల మాట్లాడారు. 'ప్రతిపక్ష నేత హోదా ఇస్తేనే అసెంబ్లీకి వెళ్తాననడం జగన్‌కు భావ్యమేనా?, నియోజకవర్గంలో గెలిపించిన ప్రజల సమస్యలను అసెంబ్లీ వేదికగా లేవనెత్తాల్సిన బాధ్యత జగన్‌కు లేదా?' అని నిలదీశారు. అసెంబ్లీలో మైకు ఇవ్వని పరిస్థితి రావడానికి జగన్ స్వయంకృపరాధమని పేర్కొన్నారు. 'కూటమి ప్రభుత్వం బడ్జెట్‌ను ప్రవేశ పెడితే అసెంబ్లీకి వెళ్లరా? బడ్జెట్ పద్దులపై ప్రతిపక్షంకాక మరెవరు ప్రశ్నిస్తారు? ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ఎండగట్టేది ఎవరు?' అని ప్రశ్నించారు. అసెంబ్లీలో ప్రభుత్వాన్ని నిలదీసే దమ్మూ ధైర్యం లేకపోతే జగన్ సహా వైసీపీ సభ్యులు ఎమ్మెల్యే పదవులకు రాజీనామా చేయాలని షర్మిల డిమాండ్ చేశారు. ఈ మేరకు వైసీపీ ఎమ్మెల్యేలకు ఆమె బహిరంగ లేఖ రాశారు. కూటమి ప్రభుత్వం శాసనసభలో ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజా బడ్జెట్ కాదని.. కూటమి పార్టీల మరో మేనిఫెస్టోగా ఉందని విమర్శించారు. 'కూటమి ప్రవేశపెట్టింది బడ్జెట్టో, మేనిఫెస్టోనో అర్థం కావడంలేదు.

# అమృత్ టెండర్లలో సీఎం భారీ అవినీతి!: కేటీఆర్

(మొదటి పేజీ తరువాయి)

ఈ మేరకు సోమవారం రాత్రి రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, దామోదరరావు, సురేశ్‌రెడ్డి, మాజీ ఎంపీలు మాలోత్ కవిత, బడుగుల లింగయ్య యాదవ్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుతో కలిసి కేటీఆర్ కేంద్ర మంత్రి ఖట్టర్‌ను కలిసి అమృత్ టెండర్లలో జరిగిన స్కాంపై ఫిర్యాదు చేశారు.

అమృత్ టెండర్లలో ముఖ్యమంత్రి బావమరిది సృజన్ రెడ్డికి చెందిన కంపెనీ 'శోధా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్'రూ.1,137 కోట్ల పనులను దక్కించుకుందని కేటీఆర్ ఆరోపించారు. 2021%-%22 ఆర్థిక సంవత్సరంలో కేవలం రూ. 2.20 కోట్ల లాభాన్ని చూపించిన కంపెనీకి రూ.1,137 కోట్ల పనులు ఎలా కట్టబెడతారని ఫిర్యాదులో ప్రశ్నించారు. ఏమాత్రం అనుభవం, అర్హత లేని కంపెనీకి ఇన్ని కోట్ల పనులు అప్పగించారంటే తెర వెనుక భారీ అవినీతి బాగోతం నడిచిందనే విషయం అర్థమవుతోందని చెప్పారు. ఈ వ్యవహారంలో స్వయాన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డే అవినీతికి పాల్పడ్డారని కేటీఆర్ ఆరోపించారు. ముఖ్యమంత్రి బావమరిది కంపెనీ కావటంతోనే ఇండియన్ హ్యూమ్ పైప్స్ లిమిటెడ్ సంస్థ మొత్తం ప్రాజెక్ట్‌లో 80 శాతం పనులను శోధా సంస్థకు అప్పగించిందన్నారు. ఈ టెండర్లలో సీఎం బావమరిది ప్రధాన భాగస్వామి అని తెలిపారు. ఆఫీస్ ఆఫ్ ప్రాఫిట్ అనే నిబంధనను ఉల్లంఘించిన వారు ఎంతటి వారైనా.. వారిపై వేటు వేయొచ్చని కేటీఆర్ చెప్పారు. ఇందుకు సంబంధించి పలు కేసులను కూడా ఆయన ఉదహరించారు. జార?ండ్ సీఎం హేమంత్ సోరెన్ గనుల కేటాయింపు, 1983లో బిహారీలాల్ దోబ్రే వర్సెస్ రోషన్ లాల్ దోబ్రే కేసు, 2005లో శత్రుచర్ల చంద్రశేఖర్ రాజు వర్సెస్ వైరిచెర్ల ప్రదీప్ కుమార్ దేవ్ కేసు, 2001లో జయా బచ్చన్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసు, 2003లో దివ్య ప్రకాష్ వర్సెస్ కులతార్ చంద్ రాణా కేసులను కేటీఆర్ కేంద్రమంత్రికి వివరించారు. 2014లో హరియాణాలో సోనియాగాంధీ అల్లుడు రాబర్ట్ వాద్రా కేసులనూ ప్రస్తావించారు.

# తొలి దశలో పైచేయి ఎవరిదో?

మొదటి విడత పోలింగ్ జరిగే స్థానాల్లో ఇప్పటికే ప్రచారపర్వం ముగిసింది. తొలి దశ పోలింగ్ జరగనున్న అన్ని స్థానాల్లో ఎన్డీయే, ఇండియా కూటమి మధ్య హోరాహోరీ పోరు నెలకొన్నది. 2019 ఎన్నికల్లో ఈ 43 స్థానాల్లో 25 స్థానాలను జేఎంఎం, కాంగ్రెస్, ఆర్జేడీ కూటమి గెలుచుకోగా, బీజేపీ కేవలం 13 స్థానాలను, స్వతంత్రులు రెండు స్థానాలను, ఎన్సీపీ ఒక్క సీటును, జేవీఎం ఒక్క సీటును దక్కించుకున్నాయి. 43 నియోజవకర్గాల్లో 20 ఎస్టీ రిజర్వుడ్, ఆరు ఎస్సీ రిజర్వుడ్ స్థానాలు ఉన్నాయి. గత ఎన్నికల్లో వీటిల్లో 18 స్థానాలను కాంగ్రెస్, జేఎంఎం, ఆర్జేడీ కూటమే దక్కించుకోగా, రెండింటిని మాత్రమే బీజేపీ గెలుచుకుంది. ఈసారి కూడా ఎస్టీ రిజర్వుడ్ స్థానాలపై ఇండియా కూటమి భారీగా ఆశలు పెట్టుకున్నది. ముఖ్యమంత్రి హేమంత్ సోరేన్ అరెస్టుపై సానుభూతి కలిసొస్తుందని భావిస్తున్నది. సోరేన్ సైతం ప్రధానంగా ఎస్టీల హక్కులనే ప్రస్తావిస్తూ ప్రచారం చేశారు. బీజేపీ కూడా గిరిజన ఓటర్లను ఆకర్షించేందుకు ప్రయత్నించింది. తొలి దశ ఎన్నికల్లో మాజీ ముఖ్యమంత్రి చంపయీ సోరేన్‌తో పాటు ఆరుగురు మంత్రులు, పలువురు కీలక నేతలు రంగంలో ఉన్నారు. నెల క్రితం జేఎంఎంను వీడి బీజేపీలో చేరిన చంపయీ సోరేన్ మరోసారి సరైకెల్లా నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్నారు. 1991 నుంచి ఇక్కడ ఆయన ఆరుసార్లు విజయం సాధించారు. గత ఎన్నికల్లో ఆయనపై బీజేపీ తరపున పోటీ చేసి ఓడిన గణేశ్ మహలి ఈసారి జేఎంఎం నుంచి పోటీ చేస్తుండటంతో ఈ నియోజవకర్గంలో ఎన్నిక ఆసక్తికరంగా మారింది. రాంచి, జంషెడ్‌పూర్ పశ్చిమ, తూర్పు, జగన్నాథ్‌పూర్, లొహర్దగ, గర్వా, చైబాసా, లతేహర్, పోట్క వంటి స్థానాలూ కీలకంగా మారాయి. జగన్నాథ్‌పూర్ నుంచి మాజీ ముఖ్యమంత్రి మధు కోడా భార్య గీతా కోడా, పోట్ల నుంచి మరో మాజీ ముఖ్యమంత్రి అర్జున్ ముండా భార్య మీరా బీజేపీ నుంచి పోటీ చేస్తుండటంలో ఈ స్థానాలపై ఆసక్తి నెలకొన్నది.

# బీఆర్ నాయుడిని ఎందుకు జైలుకు పంపలేదు?: పోసాని

హైదరాబాద్: ప్రజల తరపున ప్రశ్నించడం మానేశాయని వైఎస్సార్‌సీపీ నేత పోసాని కృష్ణ మురళి అన్నారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, ఏపీలో అరాచక పాలన జరుగుతుందని ధ్వజమెత్తారు. ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెట్టి జైళ్లకు పంపుతున్నారు. చంద్రబాబు సూపర్ సిక్స్ అని ప్రచారం చేశాడు. ఇవ్వడం మానేశాడు. బస్సులు ఫ్రీ, ఆడపిల్లలకు 15 వేలు అన్నాడు. ఇంతవరకు ఇవ్వలేదు. హామీల గురించి ప్రశ్నిస్తున్నవారిని అరెస్ట్‌లు చేయిస్తున్నాడు" అంటూ పోసాని నిలదీశారు. 'నేను రోడ్డు మీదకు వస్తే కార్యకర్తతో చంపించే లెవెల్‌లో టీవీ 5 కథనాలు ఉన్నాయి. నేను సైకో అని.. పార్టీలు మారతానని ప్రచారం చేస్తోంది. చంద్రబాబు ఆరు వందల వాగ్ధానాలు చేశాడు. మేము ఎందుకు ప్రశ్నించకూడదు. నాలాంటి వాళ్లను తిట్టినందుకు టీవీ5 నాయుడికి టీటీడీ ఛైర్మన్ పదవి ఇచ్చారు. చంద్రబాబు కాళ్ల దగ్గరకు వెళ్లి డబ్బు సంపాదించుకున్నారు. బీఆర్ నాయుడు సినిమా ఇండస్ట్రీని తిట్టించాడు. సినీ ఇండస్ట్రీలో ఆడవాళ్లను తిట్టించిన బీఆర్‌నాయుడిని ఎందుకు జైలుకు పపలేదు?'??' అని పోసాని ప్రశ్నించారు. "పని చేయని ప్రభుత్వాన్ని తిట్టేవాళ్లతో ప్రమాదం లేదు. ఓట్లు వేయించుకుని హామీలు నెరవేర్చని వాళ్లతోనే ప్రమాదం.

# లగచర్ల, రోటిబండ, పులిచర్లకుంట తండాల్లో టెన్షన్ టెన్షన్



(మొదటి పేజీ తరువాయి)

హాజరైన కలెక్టర్ సహా ఉన్నతాధికారులపై దాడికి పాల్పడిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో రాత్రి ఒంటిగంట సమయంలో లగచర్లకు చేరుకున్న సుమారు 300 మంది సాయుధ పోలీసులు 2 గంటల ప్రాంతంలో లగచర్ల, రోటిబండతండా, పులిచెర్లకుంట తండాలను అష్ట దిగ్బంధనం చేశారు. ఇళ్లలో నిద్రిస్తున్న రైతులు, యువకులను అదుపులోకి తీసుకున్నారు. పిలిచినా స్పందించని వారి తలుపులు బద్ధలుకొట్టి లోనికి వెళ్లారు. మూడు గ్రామాల్లో సుమారు 50 మందికి పైగా అదుపులోకి తీసుకున్నారు. ఇప్పటికే అనుమానితులను గుర్తించిన పోలీసులు వారి సెల్‌ఫోన్ సిగ్నల్స్ ఆధారంగా గాలింపు చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో పలువురిని అదుపులోకి తీసుకున్నారు.

ఏ ఇంటిని చూసినా తాళాలే..

అర్ధరాత్రి వేళ పోలీసులు తమ కుటుంబ సభ్యులను తీసుకెళ్లడంతో మహిళలు భయాందోళనకు గుర య్యారు. అయితే ఎప్పుడైనా పోలీసులు దాడి చేసే అవకాశం ఉందని ఊహించిన పలువురు సాయంత్రంలోపే బంధువుల ఇళ్లకు వెళ్లిపోయారు.

రాత్రి వేళ పోలీసులు రావడంతో భయకంపితులైన మిగిలిన వారు ఉదయాన్నే ఇతర గ్రామాలకు తరలివెళ్లారు. దీంతో ఉదయం 8 గంటల లోపే గ్రామాలు ఖాళీ అయిపోయాయి. గ్రామాల్లో ఏ ఇంటిని చూసి నా తాళాలే దర్శనమిచ్చాయి. పశువులు, గొర్రెలు, మేకలు మాత్రం దొడ్లలోనే ఉన్నాయి.

**పోలీసుల అదుపులోనే 16 మంది**

అనుమానంతో అదుపులోకి తీసుకున్న సుమారు 50 మందిని పోలీసులు మంగళవారం తెల్లవారుజామున పరిగి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ఘటనకు సంబంధించిన వీడియోలు, ఫొటోలు చూపిస్తూ విచారణ నిర్వహించారు. దాడికి పాల్పడిన వారి, ఇందుకు ప్రేరేపించిన వారి వివరాలను అడిగి తెలుసుకున్నారు.

ఘటనతో సంబంధం ఉన్న 16 మందిని పీఎస్‌లోనే ఉంచుకుని మిగిలిన వారిని వదిలేశారు. 16 మందికి పరిగి ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్య పరీక్షలు చేయించారు. వీరిని కొడంగల్ న్యాయమూర్తి ఎదుట హాజరు పరిచే అవకాశం ఉంది. ఇదిలా ఉండగా రైతుల దాడిలో గాయపడిన కడా ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డి సోమవారం సాయంత్రం నిమ్స్ ఆస్పత్రిలో వైద్యం చేయించుకున్నారు.

**బీఆర్ఎస్ నేతల అరెస్టు**

లగచర్లలో ఫార్మా బాధిత రైతులను పరామర్శించేందుకు బయలుదేరిన బీఆర్ఎస్ నేతలు.. మాజీ స్పీకర్ మధుసూదనాచారి, ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌తో పాటు మాజీ ఎమ్మెల్యేలు పట్నం నరేందర్‌రెడ్డి, కొప్పుల మహేశ్‌రెడ్డి, మెతుకు ఆనంద్, బీసీ కమిషన్ మాజీ సభ్యుడు శుభప్రద్‌పటేల్, కార్తీక్‌రెడ్డిని పోలీసులు అరెస్టు చేశారు. హైదరాబాద్ నుంచి లగచర్లకు వెళ్తుండగా చన్గోముల్ పోలీస్ స్టేషన్ వద్ద అదుపులోకి తీసుకున్నారు. సుమారు 40 నిమిషాల తర్వాత హైదరాబాద్ పంపించేశారు. ఈ సందర్భంగా మధుసూదనాచారి మాట్లాడుతూ.. మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ తెలంగాణ ప్రజల బతుకులను బజారుకీడుస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో దుర్మార్గపు పాలన కొనసాగుతోందని అన్నారు. ఫార్మా కంపెనీ కోసం తాతల కాలం నుంచి సాగు చేసుకుంటున్న భూములను లాక్కుని, వారి జీవితాలను నాశనం చేయాలని చూస్తున్నారన్నారు. రైతులపై పెట్టిన కేసులను బేషరతుగా వెనక్కి తీసుకోని పక్షంలో బీఆర్ఎస్ తరఫున ఆందోళన తప్పదని హెచ్చరించారు. సీఎం రేవంత్‌రెడ్డి అనాలోచిత నిర్ణయాలు, ప్రతీకారేచ్ఛతోనే ఇలాంటి దుష్పరిణామాలు జరుగుతున్నాయని ప్రవీణ్‌కుమార్ విమర్శించారు. బీఆర్ఎస్ ఏనాడూ అధికారులపై దాడులను ప్రోత్సహించలేదన్నారు.

# బూతులు తిడితే ప్రజలు స్వాగతించరు..

(మొదటి పేజీ తరువాయి)

అంతకుముందు స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు నేతృత్వంలో... బడ్జెట్‌పై నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలోనూ చంద్రబాబు ప్రసంగించారు. ఇసుక, మద్యం జోలికి వెళ్లొద్దని ఎమ్మెల్యేలను ఆదేశించారు. "అసెంబ్లీలో ప్రతిపక్షం లేదు కదా....అని అనుకోవద్దు. ప్రతిపక్ష పార్టీకి బాధ్యత లేదు. కానీ మనకు బాధ్యత ఉంది. మనం ప్రజలకు జవాబుదారీగా పని చేద్దాం" అని కూటమి ఎమ్మెల్యేలకు చంద్రబాబు హితవు పలికారు. "అధికారంలోకి రాగానే ఏడు శ్వేతపత్రాలు విడుదల చేశాం. ఐదేళ్ల విధ్వంసాన్ని ప్రజలనకు ఆ శ్వేతపత్రాల ద్వారా తెలియజేశాం. ప్రజలు గెలవాలి... రాష్ట్రం నిలవాలి అని ఎన్నికల ముందు పిలుపునిచ్చాం. ప్రజలు మన పక్షాన నిలిచి గెలిపించారు.. ఇప్పుడు వారి ఆకాంక్షలను మనం నెరవేర్చాలి" అని నిర్దేశించారు. కేంద్రం సహకరించకుంటే చాలా ఇబ్బందులు పడేవాళ్లమని, ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను అమలు చేయలేకపోయేవారమని తెలిపారు. "మనం అధికారంలోకి వచ్చిన 150 రోజుల్లో అనేక హామీలు అమలు చేసి, పలు కార్యక్రమాలు చేపట్టాం. ఏ రాష్ట్రంలో ఇవ్వనిస్థాయిలో 64 లక్షల మందికి పెన్షన్లు అందిస్తున్నాం. అన్న క్యాంటీన్లతో పాటు దీపావళి నుంచి దీపం - 2 పథకం కింద ఉచిత గ్యాస్ సిలిండర్ కూడా అందిస్తున్నాం. రాష్ట్రంలో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయడంతోపాటు అభివృద్ధిని కూడా జోడెద్దుల బండి మాదిరి ముందుకు తీసుకెళుతున్నాం. అభివృద్ధి చేస్తే సంపద పెరుగుతుంది. సంపద పెరిగితే సంక్షేమ కార్యక్రమాలు మరిన్ని అమలు చేయవచ్చు. ఎస్సీ వర్గీకరణపైనా ఇప్పటికే ఎమ్మెల్యేలతో మాట్లాడాం. జిల్లా వారీగా ఏబీసీ కేటగిరీలు పెట్టి జిల్లా, జోన్, స్టేట్ వారీగా కమిటీలు వేసి అమలు చేస్తాం. ప్రతి ఒక్కరూ పేదలతో మమేకమవ్వాలి. వారి కనీస అవసరాలు తీర్చాలి" అని ముఖ్యమంత్రి కోరారు. ఇంకా చంద్రబాబు ఏమన్నారంటే..

**ప్రజా సమస్యలపై...**

"ప్రతి ఎమ్మెల్యే జాగ్రత్తగా ఉండాలి. బిల్లులు, పాలసీలపై అధ్యయనం చేయాలి. పబ్లిక్ గవర్నెన్స్‌లో ఎమ్మెల్యేలనూ భాగస్వాములను చేస్తాను. స్వర్ణాంధ్రప్రదేశ్ విజన్ 2047 డాక్యుమెంట్‌ను రూపొందిస్తున్నాం. 20247 నాటికి 43 వేల డాలర్ల తలసరి ఆదాయం లక్ష్యంగా పెట్టుకున్నాం. ఇప్పటికే ఇసుక, భూ ఆక్రమణల నిరోధక చట్టం, మద్యం పాలసీలు ప్రవేశపెట్టాం. క్లీన్ ఎనర్జీ, డ్రోన్, ఎలక్ట్రానిక్ పాలసీ, ఫుడ్ ప్రాసెసింగ్, ఇన్‌ఫ్రా లపై పాలసీలు తెచ్చాం. ఇలా 10 పాలసీల ఆధారంగా విజన్ డాక్యుమెంట్ తయారు చేస్తున్నాం. మనం తెచ్చిన పాలసీలు దారిద్రాన్ని నిర్మూలించి... ఉద్యోగ కల్పనకు ఉపయోగపడతాయి. ఒక కుటుంబం.. ఒక పారిశ్రామికవేత్త అనే నినాదం తీసుకొచ్చాం. రతన్ టాటా పేరుతో ఇన్నోవేషన్ హబ్‌ను అమరావతిలో ఏర్పాటు చేస్తాం. విశాఖ, రాజమండ్రి, విజయవాడ,అనంతపురంలో కూడా హబ్‌లు ఉంటాయి. టాటా సంస్థ 10వేల ఉద్యోగాల కల్పనకు ముందుకొచ్చింది. టీసీఎస్, ఇన్ఫోసిస్, సత్యం వంటి దాదాపు 10 పెద్ద కంపెనీలు రాష్ట్రానికి తీసుకొస్తాం".

**సచివాలయాల పునర్వ్యవస్థీకరణ**

"ప్రతి నియోజకవర్గంలో ఒక ఇండస్ట్రియల్ పార్కు ఉంటుంది. ఎమ్మెల్యేలే దానికి చైర్మన్లుగా ఉంటారు. అక్కడ పరిశ్రమలు పెట్టించే బాధ్యత ఎమ్మెల్యేలు తీసుకోవాలి. అమరావతికి కేంద్రం.... ఏడీజీ, ప్రపంచ బ్యాంకు ద్వారా రూ.15 వేల కోట్ల ఆర్థికసాయం అంది ంచేందుకు ముం దుకొచ్చింది. సచివాలయాలను రీ - ఆర్గనైజ్ చేయాల్సి ఉంది. జవాబుదారీతనాన్ని ఏర్పరిచి అన్ని సచివాలయాలను అంతర్భాగం చేస్తూ మరింతగా సేవలందించేలా చేస్తాం. పంచాయతీల్లో చేపట్టిన పనులు కూడా జనవరిలోపు పూర్తి చేయాలని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఇప్పటికే ఆదేశాలిచ్చారు. రూ.860 కోట్లతో రాష్ట్రంలోని రోడ్లపై గుంతలు పూడ్చే కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం."

**నేనూ నేర్చుకున్నా....**

"ఎమ్మెల్యేల కోసం ఏర్పాటుచేసిన శిక్షణ కార్యక్రమం నుంచి నేనూ రెండు విషయాలు నేర్చుకున్నాను. గ్రీన్ బడ్జెట్‌తో పాటు సస్టైనబుల్ బడ్జెట్‌పైనా కొంత అవగాహన వచ్చింది. ప్రకృతి అవసరాల నిమిత్తం ఖర్చుచేసే నిధులతో పాటు సోలార్, విండ్, బయోగ్యాస్ వంటి ప్రాజెక్టు ద్వారా వచ్చే ఆదాయాన్ని కూడా కలుపుకొని గ్రీన్ బడ్జెట్ ప్రవేశపెడితే బాగుంటుందన్న ఆలోచన వచ్చింది. వచ్చే ఏడాది నుంచి దీనిపై దృష్టి పెడదాం. అలానే సస్టైనబుల్ బడ్జెట్ కూడా రాష్ట్రానికి అవసరమే". ఇసుక పాలసీని అందరూ చదివి అర్థం చేసుకోవాలని చంద్రబాబు సూచించారు. చీరాల ఎమ్మెల్యే కొండయ్య మాట్లాడుతూ...ఇసుక పాలసీ బాగోలేదన్నారు.

# అభివృద్ధికి బ్రేకులు వేయడంలో పీహెచ్‌డీ

(మొదటి పేజీ తరువాయి)

చంద్రాపూర్/షోలాపూర్: మహారాష్ట్రలో ప్రతిపక్ష మహా వికాస్ అఘాడీ(ఎంవీఏ)పై ప్రధాని నరేంద్ర మోదీ మరోసారి విరుచుకుపడ్డారు. ఆ కూటమిలో ఉన్న పార్టీలన్నీ అవినీతికి మారుపేరు అని మండిపడ్డారు. అవినీతి పార్టీలు జట్టుకట్టాయని అన్నారు. అభివృద్ధికి బ్రేకులు వేయడంలో ఎంవీఏ పార్టీలు పీహెచ్‌డీ చేశాయని, కాంగ్రెస్ పార్టీ డబుల్ పీహెచ్‌డీ చేసిందని ధ్వజమెత్తారు. మంగళవారం చంద్రాపూర్, షోలాపూర్‌లో ఎన్నికల ప్రచార సభల్లో ప్రధాని మోదీ మాట్లాడారు. అభివృద్ధి చేయడం చేతకాని పార్టీలకు అభివృద్ధిని అడ్డుకోవడం మాత్రమే తెలుసని విమర్శించారు. చంద్రాపూర్ ప్రజలు రైలు మార్గం కావాలని దశాబ్దాలుగా కోరుతున్నారని, కాంగ్రెస్ కూటమి ఆ ప్రయత్నం నెరవేరనివ్వలేదని అన్నారు. మహాయుతి పాలనలో మహారాష్ట్రలో ప్రతిపక్షాలకు అందనంత వేగంతో అభివృద్ధి జరుగుతోందని వివరించారు. మరో ఐదేళ్లపాటు ఇదే వేగంతో ప్రగతి కొనసాగిస్తామని, అసెంబ్లీ ఎన్నికల్లో తమ కూటమికి అధికారం అప్పగించాలని కోరారు. బీజేపీ మేనిఫెస్టో 'మహారాష్ట్ర వికాస్ కీ గ్యారంటీ'గా మారడం ఖాయమన్నారు. డబుల్ ఇంజిన్ ప్రభుత్వానికి మరోసారి పట్టం కట్టాలని పిలుపునిచ్చారు. డబుల్ ఇంజిన్ ప్రభుత్వం అంటే అర్థం డబుల్ స్పీడ్ డెవలప్‌మెంట్ అని వివరించారు. ప్రధాని మోదీ ఇంకా ఏం మాట్లాడారంటే...

**బడుగులను కాంగ్రెస్ ఎదగనివ్వలేదు**

"దేశాన్ని పాలించడానికే జన్మించామని కాంగ్రెస్ రాజకుటుంబం భావిస్తోంది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత దళితులు, ఆదివాసీలు, వెనుకబడిన వర్గాలను కాంగ్రెస్ పైకి ఎదగనివ్వలేదు. రిజర్వేషన్ల గురించి మాట్లాడితే ఆ పార్టీకి చిరాకు పుడుతోంది. దళితులు, గిరిజనులు, బీసీలు అనుభవిస్తున్న ప్రత్యేక హక్కులను ప్రశ్నిస్తూ 1980వ దశకంలో రాజీవ్‌గాంధీ నేతృత్వంలోని కాంగ్రెస్ పార్టీ ప్రకటనలు ఇచ్చింది. ఆ పాత ప్రకటనలు సోషల్ మీడియాలో కనిపిస్తున్నాయి. కాంగ్రెస్ రిజర్వేషన్ వ్యతిరేక వైఖరిని వీటిని బట్టి అర్థం చేసుకోవచ్చు. సమాజాన్ని కులాల పేరిట ముక్కలు చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రమాదకరమైన ఆట ఆడుతోంది. ఒకవేళ గిరిజనులను కులాల వారీగా విడదీస్తే వారి గుర్తింపు, బలం కనుమరుగవుతాయి.

# కొత్తగా నాలుగు డ్రగ్ టెస్టింగ్ ల్యాబ్‌లు

(మొదటి పేజీ తరువాయి)

హైదరాబాద్: రాష్ట్రంలో ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా 4 కొత్త డ్రగ్ టెస్టింగ్ ల్యాబ్‌లను ఏర్పాటు చేస్తామని ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ చెప్పారు. హైదరాబాద్‌లో ప్రస్తుతం ఉన్న ల్యాబ్ ఆధునీకరణతో పాటు కొత్త ల్యాబ్‌ల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. మషల్కర్ కమిటీ సిఫారసులకు అనుగుణంగా డ్రగ్ ఇన్‌స్పెక్టర్ల సంఖ్యను పెంచేందుకు కూడా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. ప్రస్తుతం 71 మంది డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు మాత్రమే ఉన్నారని, అదనంగా కనీసం 150 (అదనంగా ఇంకో 80 పోస్టులు) మంది అవసరం అని అధికారులు మంత్రికి తెలిపారు. దీనిపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో చర్చించి అవసరమైన మేర పోస్టులు మంజూరు చేయిస్తామని మంత్రి పేర్కొన్నారు. మంగళవారం డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ (డీసీఏ) అధికారులు, తెలంగాణ మెడికల్ సర్వీసెస్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (టీజీఎంసీఐడీసీ) అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. నాసిరకం, నకిలీ మందులు తయారు చేసే సంస్థలపై, వాటిని విక్రయించేవారిపై కఠినచర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఫార్మా కంపెనీలు, ఔషధ తయారీ యూనిట్లు, మందుల దుకాణాల్లో మరింత విస్తృతంగా తనిఖీలు చేయాలని సూచించారు. డ్రగ్స్‌కు సంబంధించిన ఫిర్యాదుల స్వీకరణకు కలెక్టరేట్లలో ఫిర్యాదుల విభాగాలు (కంప్లైంట్ సెల్స్), వీటి ఆకస్మిక తనిఖీల కోసం రాష్ట్ర స్థాయిలో విజిలెన్స్ సెల్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రులకు పంపిణీ చేసే మందుల కొనుగోలు విషయంలో టీజీఎంఎస్ఐడీసీకి అవసరమైన సహకారం అందించాలని డీసీఏ అధికారులకు సూచించారు. సమావేశంలో ఆరోగ్యశాఖ కార్యదర్శి క్రిస్టినా జెడ్ చొంగ్తూ, డీసీఏ డీజీ వీబీ కమలాసన్‌రెడ్డి, టీజీఎంఎస్ఐడీసీ ఎండీ హేమంత్ సహదేవరావు, డీసీఏ జాయింట్ డైరెక్టర్ జి.రాందాన్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రమ దోపిడికి వ్యతిరేకంగా ఉద్యమించాలి

## ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు ఎండి యూసుఫ్,

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్)

యాదాద్రి భువనగిరి జిల్లా స్థాయి ట్రేడ్ యూనియన్ శిక్షణ తరగతుల్లో నాయకులు మాట్లాడుతూ కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్ లను రద్దు చేసే వరకు పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని, పాలక వర్గాలు కార్పొరేట్ శక్తుల తొత్తుగా మారాయని అనేక దశాబ్దాల పాటు పోరాడి సాధించుకున్న హక్కులు ఇప్పుడు కనుమరుగై మోడీ సర్కార్ కబంధ హస్తాల్లో చిక్కుకున్నాయని ఏఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు ఎండి యూసుఫ్, ప్రధాన కార్యదర్శి ఎస్ బాలరాజ్ తెలిపారు.ఏఐటియుసి యాదాద్రి భువనగిరి జిల్లా స్థాయి ట్రేడ్ యూనియన్ శిక్షణా తరగతులు చౌటుప్పల్ మున్సిపాలిటీ కేంద్రంలోని జయశ్రీ గార్డెన్స్ లో ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు గోరేటి రాములు ప్రధాన కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ అధ్యక్షవర్గంగా వ్యవహరించారు. ముందుగా ఏఐటీయూసీ జెండాను రాష్ట్ర అధ్యక్షులు యూసఫ్ ఆవిష్కరించి క్లాస్ లను ప్రారంభించారు. ఈ శిక్షణా తరగతుల్లో ఏఐటియుసి చరిత్ర, కార్మిక చట్టాలు, లేబర్ కోడ్ లు అనే అంశంపై యూసుఫ్ బోధించారు. మార్క్సిస్ట్ మూల సూత్రాలు అనే అంశంపై ఏఐటీయూసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పానుగంటి పర్వతాలు బోధించారు. 1920లో ఆవిర్భావించిన ఏఐటియుసి స్వాతంత్ర్య పోరాటంలో అలుపెరుగని పాత్ర పోషించిందని సంపూర్ణ స్వాతంత్ర్యాన్ని కోరింది మొదట -ఏఐటియుసి అని వారు తెలిపారు. స్వాతంత్ర్య ఉద్యమానికి ముందు ఆ తర్వాత స్వాతంత్ర్య భారతదేశంలోను -అలుపెరుగని పోరాటాలతో హక్కులను సాధించిన ఘనత ఏఐటియుసికి దక్కుతుందన్నారు. ఎన్డీఏ పాలనలో కార్మిక హక్కులు హరించబడుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కార్మిక చట్టాల సవరణ పేరుతో యాజమాన్యాల క్రింద కార్మికులు బానిసలుగా పనిచేయాల్సిన పరిస్థితి దాపురించిందన్నారు. మోడీకి కార్పొరేట్ల రక్షణ తప్ప కార్మిక సంక్షేమం తెలియదని ఆయన తెలిపారు. సంఘటిత, అసంఘటిత రంగాల్లో పనిచేస్తున్న కార్మికులు తమ హక్కుల కోసం పోరాడాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ప్రపంచీకరణ, మతోన్మాదం, కార్మిక చట్టాల సవరణ ఇప్పుడు - అత్యంత వేగంగా ఈ ప్రభుత్వం అమలు చేస్తుందని దీనిని ప్రతిఘటించేందుకు సమరశీల పోరాటాలకు కార్మిక -వర్గం సిద్ధం కావాలన్నారు. పాలకులు కార్మికులను కాదని యాజమాన్యాలకు వత్తాసు పలుకుతున్నాయని, శ్రమకు తగిన వేతనం ఇప్పించడంలో విఫలమవుతున్నాయన్నారు. గతంలో కార్మిక చట్టాలు అత్యంత పదునుగా ఉండడంతో శ్రమకు తగిన రీతిలో కాకపోయినా కనీసం సగమైనా వేతనం లభించేదని ఇప్పుడు ఆ పరిస్థితి లేదన్నారు. కార్మికుల సంక్షేమాన్ని చూడాల్సిన పాలకులు యాజమాన్యాల సంక్షేమాన్ని చూస్తున్నారని యాజమాన్యాలకు వేల కోట్ల రాయితీలు ప్రకటిస్తున్నా ప్రభుత్వాలు కార్మికుల గురించి ఆలోచించడం లేదన్నారు.సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు




మాట్లాడుతూ పాలకులు అవలంబిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలకు సిద్ధాం కావాలని పిలుపునిచ్చారు. కార్మిక వర్గము నిర్వహించే పోరాటాలకు కమ్యూనిస్టు పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని తెలిపారు. నిత్యవసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటుతుంటే అదుపు చేయడంలో పాలకులు విఫలమయ్యారని, ధరలు పెరగడం వల్ల కార్మికమూ మధ్యతరగతి వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ,ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ వ్యవస్థను రద్దు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. గత ఎన్నికల ముందు రాష్ట్ర ప్రభుత్వం కార్మిక వర్గానికి ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరారు.ఏఐటియుసి రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం నర్సింహా మాట్లాడుతూ ఉద్యమ నేపథ్యం కార్మికుల సమస్యలు పోరాట మార్గాలపై దశ దిశ నిర్దేశం చేశారు. జిల్లాలోని కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, పోరాటా లకు సిద్ధం కావాలని అయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం నరసింహ, సిపిఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీ రాములు, సహాయ కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి, ఏఐటీయూసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పానుగంటి పర్వతాలు, ప్రజానాట్య మండలి రాష్ట్ర అధ్యక్షులు కురిమిద్ద శ్రీనివాస్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చనగొని గాలయ్య, చెక్క వెంకటేష్, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు గోరేటి రాములు ప్రధాన కార్యదర్శి ఎండీ ఇమ్రాన్, సిపిఐ చౌటుప్పల్, నారాయణపురం, వలిగొండ, బొమ్మరామారం మండల కార్యదర్శిలు పల్లె శేఖర్ రెడ్డి, దుబ్బాక భాస్కర్, పోలేపాక యాదయ్య, అన్నేమైన వెంకటేష్, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు పిల్లి శంకర్, గొరిగే నరసింహ, సహాయ కార్యదర్శులు గనబోయిన వెంకటేష్, కోరేళ్ళ మచ్చగిరి, ఏఐటీయూసీ మండల అధ్యక్షులు టంగుటూరి రాములు, సిపిఐ పట్టణ కార్యదర్శి పగిళ్ల మోహన్ రెడ్డి, సివిల్ సప్లై హమాలీ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు పాపగళ్ల శంకరయ్య నాయకులు చిలివేర్ అంజయ్య, రామలింగయ్య, రెహమాన్, కొండూరు వెంకటేష్, బద్దుల సుధాకర్, ఆరుట్ల నరేష్, సైదులు, భాస్కర్, బిక్షపతి, అంజయ్య, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.



## సి కె ఆర్ క్లాసిక్ 38 వ సౌత్ ఇండియా 2024 బాడీ బిల్డింగ్ కాంపిటీషన్ విన్నర్- మహమ్మద్ ముస్తఫా

### మిస్టర్ ఇండియా టైటిల్ గెలుపే లక్ష్యం: మహమ్మద్ ముస్తఫా

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్)

సికింద్రాబాద్ ఏటి.ఐటిఐ గ్రాండ్ అల్వాల్ లో సి కె ఆర్ క్లాసిక్ 38 వ మిస్టర్ అండ్ మిస్ సౌత్ ఇండియా 2024 బాడీ బిల్డింగ్ కాంపిటీషన్ ఘనంగా నిర్వహించారు 65 కేజీ కేటగిరిలో ఎల్ బి నగర్ నివాసి మహమ్మద్ ముస్తఫా 38వ సౌత్ ఇండియా బడి బిల్డింగ్ కాంపిటేషన్ విన్నర్ గా నిలిచారు గోల్డ్ మెడల్, 5000/ వేల నగదు టైటిల్ ప్రశంస పత్రాన్ని బాడీ బిల్డింగ్ నిర్వహించిన నిర్వాహకులు అందించారు ఈ సందర్భంగా మహమ్మద్ ముస్తఫా మాట్లాడుతూ మిస్టర్ ఇండియా గెలుపే నా లక్ష్యం అని అన్నారు మిస్టర్ ఇండియా గెలుపుకై కఠిన సాధన చేస్తున్నానని తెలిపారు ఆర్థికంగా అండగా నాకు నిలబడితే మిస్టర్ ఇండియా టైటిల్ గెలిచి తెలంగాణకు పేరు తీసుకొస్తానని అన్నారు మహమ్మద్ ముస్తఫా



## మున్నూరు కాపు రైతు నాగలి విగ్రహ ప్రారంభోత్సవం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 12నిర్మల్ జిల్లా ఖానాపూర్ లో తిమ్మాపూర్, ఖానాపూర్ మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో రైతు నాగలి విగ్రహాన్ని భారీగా పలు గ్రామాల నుండి తరలివచ్చిన 3000 వేల మంది మున్నూరు కాపులతో భారీగా ర్యాలీ చేసి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా దండే విట్ఠల్, జోగురామన్న మాట్లాడుతూ మున్నూరు కాపులు ఐక్యతగా ఉండాలని, తెలంగాణ లో 18 శాతం ఉన్నామని, వ్యవసాయం చేస్తూ అందరికి అన్నం పెట్టేది రైతన్న నే అని, అందుకు ఖానాపూర్ లో రైతు విగ్రహం పెట్టిన తిమ్మాపూర్, ఖానాపూర్ సంఘమని అన్నారు. ఈ కార్యక్రమం లో డా.బండారి రాజ్ కుమార్ రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ మెంబర్ మరియు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అస్పిరెంట్, డా.కృష్ణంరాజ్ నేత్ర వైద్య నిపుణులు, కిషన్ తహసీల్దార్, చెదలు సత్యనారాయణ జగిత్యాల జిల్లా ముకాస అధ్యక్షులు, జగిత్యాల జర్నలిస్ట్ ఫోరమ్ అధ్యక్షులు రమేష్ పటేల్ వంగల, డా సందీప్ ఫీజియోథెరపి నిపుణులు, గోల్కొండ శంకర్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయంగా ఎదుర్కొనలేక బినాపై ఆరోపణలు చేస్తున్నారు

### నేను ఎవరి భూమి కబ్జా చేయలేదు

### దమ్ముంటే రాజకీయంగా ఎదుర్కోండి"

### మాజీ వైస్ ఎంపీపీ భర్త మోహన్ నాయక్,

శంషాబాద్ వార్త మిర్రర్ రాజకీయంగా ఎదుర్కొనలేక నాపై ఆరోపణలు చేస్తున్నారని కాంగ్రెస్ నాయకుడు మాజీ వైస్ ఎంపీపీ భర్త మోహన్ నాయక్ అన్నారు. మంగళవారం శంషాబాద్ మండల పరిధిలోని అల్లికోల్ తండా మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... మదనపల్లి పాత తట్ట పంచాయతీ పరిధిలోని సర్వే నంబర్ 50/29 ( 2) ఎకరాలు50/68 2.20 ఎకరాలు.50/20లో (5) రాలు 2019.2021 సంవత్సరాల్లో లింబియా శంకర్, రవి, రాజేష్,జైన్ ముఖేష్ వద్ద కొనుగోలు చేశారని పేర్కొన్నారు. కుడవత్ కుటుంబ సభ్యులు నమ్మిన సర్వే నంబర్ 50/2.50/3 50/4 50/5 50/15 సర్వే నంబర్లతో ఇతర రైతుల వద్ద వారు కొనుగోలు చేశారని ఈ భూములకు వారికి ఇలాంటి సంబంధం లేదని చెప్పారు. కొందరు రాజకీయ ఎదుగుదల ఓర్వలేక ప్రభుత్వ భూమి కబ్జా చేస్తున్నారని ఆరోపిస్తున్నారు.చెప్పారు. నేను ఎవరి భూమి కబ్జా చేయలేదు. రెవిన్యూ అధికారులు సర్వే చేసి ఎవరి భూమి ఎక్కడ ఉందో వారే తేలుస్తారని అన్నారు. రవి నాయక్,ఉమ్లా నాయక్, లాలు నాయక్,రాజు నాయక్,సూటి ప్రశ్న నేడు కొనుగోలు చేసిన సర్వే నంబర్ వేరు వాళ్ళు అమ్మిన



సర్వే నంబర్ వేరు గత ఏడు ఎనిమిది సంవత్సరాల నుండి నేను కబ్జాపై ఉన్న 2011లో సర్వే50లో రిజిస్ట్రేషన్ జరిగాయి.పైన పేర్కొన్న రైతుల నగరానికి చెందిన వ్యాపార వేత వద్ద కొనుగోలు చేశారు.నేను వ్యాపారం కోసం భూమిని కొనుగోలు చేయలేదు కేవలం పంటలు పండించడానికి పొలాలు నోటరీ చేస్తున్నానని చెప్పారు ఇలాగే అడ్డుకుంటే పరిణామాలు త్రీవంగా ఉంటాయని హెచ్చరించారు. నేను వాళ్ళ సర్వే నంబర్ ఉన్న భూమి కబ్జా చేస్తే నేడు వారి భూమి వారికి అప్పగిస్తాను అని చెప్పారు. గతంలో పెద్దల సమక్షంలో సెటిల్మెంట్చే చనా దగ్గర డబ్బులు గుంజాలనే ఉద్దేశంతో కబ్జాకు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు.

## క్యాన్సర్ తో బిటెక్ విద్యార్థిని కన్నుమూత




వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 12 క్యాన్సర్ భారిన పడి 18 సంవత్సరాల రిషి ఉమెన్స్ అఫ్ ఇంజనీరింగ్ కాలేజీ లో బిటెక్ రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని మృతి చెందిన సంఘటన జగిత్యాల జిల్లా రాయికల్ మండలం కిష్టంపేట గ్రామం లో జరిగింది. వివరాల్లోకి వెళ్తే తిరుమల శ్రీనివాస్ పద్మ ల కుమార్తె జ్యోత్స్న (18) గత 6 నెలల నుండి క్యాన్సర్ వ్యాధితో బాధ పడుతు హైదరాబాద్ లోని ఏ ఐ జి ఆసుపత్రి లో చికిత్స పొందుతూ మంగళవారం నాడు తుదిశ్వాస విడిచారు. అతి చిన్న వయస్సులో ఇలాంటి క్యాన్సర్ వ్యాదిన పడి మరణించిన జ్యోత్స్నా యొక్క అంతిమ యాత్రలో గ్రామ ప్రజలు, బంధువులు, ప్రముఖులు, స్థానిక నాయకులు వేలాది మంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రేస్ నాయకులు ఎమ్మెల్సి జీవన్ రెడ్డి, బీజేపీ నాయకురాలు భోగ శ్రావణి పాల్గొని జ్యోత్స్న పార్తివ దేహానికి నివాళులు అర్పించారు.



## డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులుగా పల్లె మధుకృష్ణ

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి నవంబర్ 12చౌటుప్పల్ మండలం జై కేసారం గ్రామం చెందిన పల్లె మధు కృష్ణ ను నవంబర్ 10,11 తేదీలలో వలిగొండ పట్టణంలో నిర్వహించిన డివైఎఫ్ఐ ద్వితీయ జిల్లా మహాసభలలో జిల్లా అధ్యక్షులుగా పల్లె మధు కృష్ణ నియమించడం జరిగింది. తరంతరం మాట్లాడుతూ యువతకు ఉపాధి అవకాశాల కోసం మహాసభలలో కార్యచరణ రూపొందించామని అన్నారు.జిల్లాలో డివైఎఫ్ఐ యువజన ఉద్యమాన్ని బలోపేతం చేసేందుకు కార్యచరణ రూపొందించమని అన్నారు..జిల్లాలో స్థానిక పరిశ్రమలలో స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని ఉద్యమాలు చేపడతామని అన్నారు విద్యార్థి యువజన సమస్యలపై సుదీర్ఘకాలంగా ఉద్యమాలలో పాల్గొన్నానని ఆ యొక్క కృషిని యువజన సంఘం గుర్తించిందని అన్నారు యువజన సమస్యలపై అలు పెరగని పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు.



## సిఎం సహాయ నిధి ద్వారా చెక్కులు పంపిణీ

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 12

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామానికి చెందిన 9 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన రూ.276500/బి వేల చెక్కులను, ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి ఆదేశాలమేరకు మంగళవారం రోజున కాంగ్రెస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో నాయకులు అందజేశారు.. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ వైద్య చికిత్స చేసుకోలేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్న ఎన్నో కుటుంబాలకు సీఎం సహాయ నిధి ఆసరాగా నిలుస్తుందని, బాధితులు అవసరమైన సమయంలో సీఎం రిలీఫ్ ఫండ్ ను సద్వినియోగం చేసుకోవాలన్నారు.. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు మారంపల్లి గంగాధర్, రైతు నాయకులు జలంధర్ రెడ్డి, గ్రామ శాఖ యూత్ అధ్యక్షులు అంతడుపుల లక్ష్మణ్, సీనియర్ నాయకులు కొమ్ముల ఆదిరెడ్డి, కాటిపల్లి గంగారెడ్డి, బుసనా వేణి శ్రీనివాస్ యాదవ్, మిట్టపల్లి రాంరెడ్డి, సురకంటి చిన్న రాజారెడ్డి, కుంట గంగారెడ్డి, కొక్కు శేఖర్ నాయిని రమేష్ గౌడ్, బొమ్మన ముత్తయ్య, ఓరగంటి శేఖర్, చాకలి నరసయ్య తదితరులు పాల్గొన్నారు.



## సంస్థాగత ఎన్నికల పర్వం- 2024" ఎన్నికల కార్యశాల

## జిల్లా ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు పిట్టల శ్రీనివాస్

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి నవంబర్ 12

భారతీయ జనతా పార్టీ చౌటుప్పల మున్సిపల్ అధ్యక్షులు కంచర్ల గోవర్ధన్ రెడ్డి,మండల అధ్యక్షులు చినుకని మల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో సంస్థాగత ఎన్నికల పర్వం- 2024" ఎన్నికల కార్యశాల లింగోజిగూడెంలోని చీకోటి ఫంక్షన్ హాల్లో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ఎన్నికల అధికారిగా నల్లగొండ జిల్లా ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు పిట్టల శ్రీనివాస్ విచ్చేసి, భారతీయ జనతా పార్టీలో సంస్థగత ఎన్నికల కార్యక్రమం జరుగుతున్నదని, కావున ప్రతి పోలింగ్ బూత్ లో పోలింగ్ బూత్ కమిటీని ఎన్నిక చేయాలని, అనంతరం మండల కమిటీ ఎన్నిక చేయబడుతుందని తెలియజేసినారు. భారతీయ జనతా పార్టీ నిబద్ధత గల పార్టీ అని, భారతీయ జనతా పార్టీలో కార్యకర్తగా పని చేస్తే సమాజంలో మంచి గుర్తింపునిస్తున్నారని, భారతీయ జనతా పార్టీ అనేకమంది కుటుంబ సభ్యులుగా చేరాలని, ప్రతి ఒక్కరు సభ్యత్వం తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మునుగోడు అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షం గౌడ్, యాదాద్రి జిల్లా ఉపాధ్యక్షులు రమణ గోని శంకర్, బిజెపి మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ పోలోజు శ్రీధర్ బాబు, బత్తుల జంగయ్య గౌడ్, ఆలె చిరంజీవి, గుజ్జుల సురేందర్ రెడ్డి, దాసోజు బిక్షమాచారి ఉడుగు వెంకటేశం గౌడ్, కైరం కొండ అశోక్, కాయతీ రమేష్, దిండు భాస్కర్, ముత్యాల భూపాల్ రెడ్డి, రాధారపు సత్తయ్య, గోశిక పురుషోత్తం, నూనె మాధవి, బత్తుల జనార్ధన్, ఎడ్ల మహేశ్వర్ రెడ్డి, కడవేరు పాండు, బత్తుల జనార్ధన్, పబ్బు వంశీ, దుర్గ కృష్ణ, వనం ధనుంజయ, కడారి ఐలయ్య, బుడ్డా సురేష్, పర్ని శ్రీనివాసరెడ్డి, పులిగిల్ల శ్రీనివాస చారి, వరగంటి భానుప్రకాష్ ఇటికాల దామోదర్ రెడ్డి, బాతరాజు ప్రవీణ్, కానుగు కొండల్, కానుగు శేఖర్, చింతల ఎల్లేష్, పకీరు ప్రభాకర్ రెడ్డి, ఈడుదుల ఐలయ్య, భాతరాజు వెంకటేష్, మిర్యాల రవి, కాయతి ముత్యాలు, బడుగు ధనుంజయ తదితరులు పాల్గొన్నారు



## ధాన్యం కొనుగోలు సాఫీగా సాగాలి.

## రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు... ఎమ్మెల్యే.

కల్వకుర్తి నవంబర్ 12 వార్త మిర్రర్ ప్రతినిధి:- రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. మండల పరిధిలో ఎలికట్ట గ్రామంలో మంగళవారం ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించాడు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కొనుగోలల్లో ఏమైనా సమస్యలు తలెత్తుతే అక్కడికక్కడే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు సూచించాడు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, తమ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలలో విక్రయించాలని అన్నారు. అనంతరం కల్వకుర్తిలోని డబల్ బెడ్ రూమ్ ల అక్కడి సౌకర్యాల కొరత గురించి వాటికి అయ్యే వ్యయం మంజూరు చేస్తామని చెప్పారు. కల్వకుర్తి ఐటిఐ కళాశాలను ఎమ్మెల్యే అకస్మిత తనిఖీ నిర్వహించారు. అక్కడ ఉన్న యంత్రాలను పరిశీలించి వినియోగంలో ఉన్నావా లేవా అని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బృంగి ఆనంద్ కుమార్, మాజీ సర్పంచ్ రాకేష్ శర్మ, వాలీబాల్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, మాజీ సర్పంచ్ రాములు, రైతులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## కబడ్డీ అండర్ -14 జాతీయస్థాయికి సింగం జోసెఫ్ ఎంపిక


పీ. ఏ.పల్లి నవంబర్ 12 వార్త మిర్రర్ :నల్గొండ జిల్లా దేవరకొండ నియోజకవర్గం పిఏపల్లి ఉమ్మడి మండలం గుడిపల్లి భీమనపల్లి గ్రామానికి చెందిన సింగం జోసెఫ్ నాలుగు రోజుల క్రితం హైదరాబాద్ మాదాపూర్ లో జరిగిన అండర్-14 రాష్ట్రస్థాయిలో నల్లగొండ జిల్లా జట్టు తరఫున ప్రతిభ కనబరిచి,అండర్ -14 విభాగంలో కబడ్డీ జాతీయస్థాయి తెలంగాణ టీంకు ఎంపిక అయ్యాడు.ఈ విద్యార్థి హోలియా జడ్.పి.హెచ్.ఎస్ లో 9వ తరగతి చదువుతున్నారు. చిన్నప్పటి నుంచే గ్రామంలో ఉన్న కబడ్డీ క్రీడాకారుల దగ్గర సన్నిహితంగా ఉండి కబడ్డీ అంటే చాలా మక్కువ పెంచుకున్నాడు , తర్వాత అనుములలో ఒక కబడ్డీ క్లబ్ లో చేరి కోచ్ రామన్న దగ్గర ఆటలోని మెళుకువలు నేర్చుకున్నాడు. ఇతను మండల స్థాయి నుంచి జాతీయస్థాయికి ఎదగడం చాలా సంతోషకరమని కుటుంబీకులు గ్రామ పెద్దలు స్నేహితులు గర్వపడుతున్నారు.

## టి యు ఎఫ్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ గా కానుగు శేఖర్ ముదిరాజ్ నియామకం



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి నవంబర్ 12

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల కేంద్రం చెందిన తెలంగాణ ఉద్యమకారులు కానుగు శేఖర్ యాదాద్రి భువనగిరి జిల్లా తెలంగాణ ఫోరం జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీగా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ నియామకం చేసినారు. కానుగు శేఖర్ ముదిరాజ్ మాట్లాడుతూ నా నియామకం చేసిన రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ కు కృతజ్ఞతలు తెలిపారు అదేవిధంగా ఫోరం యాదద్రి జిల్లా అధ్యక్షులు బాలయ్య కు మరియు ఫోరం పెద్దలకు ,నాయకులందరికీ ధన్యవాదాలు తెలియజేశారు.



## జాతీయ స్కూల్ గేమ్స్ పోటీలో బంగారు పతకం సాధించిన జునైరా

మిర్యాలగూడ నవభూమి, నవంబర్ 12:-( వార్త మిర్రర్ ప్రతినిధి)మిర్యాలగూడ పట్టణం అశోక్ నగర్ కు చెందిన జునేరా ఖుల్సుమ్ మధ్యప్రదేశ్ విదిశా జిల్లాలో జరిగిన 68వ నేషనల్ స్కూల్ ఛాంపియన్షిప్ క్రీడలలో తెలంగాణ నుంచి ప్రాతినిధ్యం వహిస్తూ అండర్ 14 తైక్వాండో ఛాంపియన్షిప్ లో బంగారు పతకాన్ని సాధించారు. ఈ తరహా క్రీడలలో నల్గొండ జిల్లాకే మొట్టమొదటి బంగారు పతకం కావడం విశేషం. విజయం పట్ల తల్లిదండ్రులు సాదిక్ అలీ, ఫర్హానా బేగం, కోచ్ యూనిస్ మాలిక్ సంతోషం వ్యక్తం చేశారు.



## రైతులకు న్యాయం జరిగే వరకూ రైతుల పక్షాన పోరాడుతాం..సబితా ఇంద్రారెడ్డి

**- ఇక్కడి భూమి ఖరీదు సుమారు నాలుగు నుంచి ఐదు కోట్ల మీరు ఇచ్చేది 19 లక్షలు**

**-ఫ్యూచర్ సిటీకి 300 ఫీట్ల రోడ్డు అవసరమా మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి**

వార్త మిర్రర్ ( రంగారెడ్డి జిల్లా ప్రతినిధి.. ధనుంజయ్ నేత ) .. నవంబర్ 12 == మహేశ్వరం నియోజకవర్గం లోని కందుకూరు మండలం ఫ్యూచర్ సిటీ ఏర్పాటుకు భూములు కోల్పోతున్న రైతులతో సమావేశమైన మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ అగర్మియాగుడా, లేమూరు, తిమ్మాపూర్, రాజులూరు ఈ నాలుగు గ్రామాల రైతుల దగ్గర ఫ్యూచర్ సిటీకి మూడు వందల ఫీట్ల రోడ్డు అక్రమంగా రైతుల దగ్గర తీసుకోవడానికి ప్రయత్నం చేస్తున్నారు ముఖ్యమంత్రి ఒక గంట మీ అధికారులతో కూర్చుని ఆలోచించండి నిజానికి ఈ రోడ్డు అవసరమా! అటుపక్క సాగర్ రోడ్డు, ఇటుపక్క శ్రీశైలం రోడ్డు, మధ్యలో రోడ్డు అవసరమా కావలసి ఉంటే తిమ్మాపూర్ రోడ్డు ఉండగా ఈ రోడ్డు దేనికి ఉపయోగం రైతులను వేధించడానికే కదా ఇక్కడి భూమి ఖరీదు సుమారు నాలుగు నుంచి ఐదు కోట్ల ఖరీదు ఉంటుంది కానీ మీరు ఇచ్చేది 19 లక్షలు ఇది మీకు న్యాయమా ముఖ్యంగా ఈ రోడ్డు అవసరమా ఎవరి కోసం వేస్తున్నారు ముఖ్యంగా చెప్పాలి అంటే ఏ రైతు దగ్గర ఎంత భూమి తీసుకున్నారో వారికి భూమికి భూమి ఇవ్వండి అని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు సొంత నియోజకవర్గ రైతులకే న్యాయం చేయని వారు తెలంగాణ రాష్ట్రంలోని అందరి రైతులకు ఏ విధంగా న్యాయం చేస్తారని ఎద్దేవా చేశారు. రైతులకు న్యాయం జరిగే వరకూ రైతుల పక్షాన పోరాడుతామని సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో భూ బాధిత రైతులు మరియు నాయకులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు



## కలెక్టర్,ఇతర అధికారులపై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

### టిజిఓ జగిత్యాల కార్యదర్శి మామిడి రమేష్

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 12

విధి నిర్వహణలో ఉన్న వికారాబాద్ కలెక్టర్ శ్రీ ప్రతీక్ జైన్ ఐఏఎస్ పై కొంత మంది రైతుల పేరు మీద జరిపిన దాడికి మరియు కొడంగల్ డెవలప్మెంట్ అథారిటీ యొక్క ప్రత్యేక అధికారి శ్రీ వెంకట్ రెడ్డి పైన మరియు ఇతర ఉద్యోగుల మీద జరిగిన దాడిని తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ , జగిత్యాల జిల్లా తీవ్రంగా ఖండిస్తున్నాము.మంగళవారం రోజున జగిత్యాల లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో కార్యదర్శి మామిడి రమేష్ మాట్లాడుతూ దోషులు ఎంతటి వారైనప్పటికీ చట్ట పరిధిలో శిక్షలు విధించాలని, దాడి చేసిన వారిపై ప్రభుత్వం తప్పకుండా చర్యలు తీసుకోవాలని, ప్రజాసేవలో ప్రభుత్వ ఉద్యోగులకు రక్షణ కల్పించాల్సి%శీ%ది గా ప్రభుత్వాన్ని కోరుచున్నాము. చట్టాన్ని తమ చేతిలోకి తీసుకొని అధికారుల మీద దాడులు చేయడం హేయమైన చర్య అని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా సహా అధ్యక్షులు కందుకూరి రవి బాబు, ఉపాధ్యక్షులు డాక్టర్ బద్దం రాజేందర్ రెడ్డి, జి.ఎస్.ఆర్. విజేందర్, కార్యవర్గ సభ్యులు గొడిసెల అశోక్ రాజ్, లక్కం ఆదిత్య, పాల్గొన్నారు.

# కులగణన సర్వే సజావుగా సాగేలా చర్యలు చేపట్టాలి

**ఏన్యూమనేటర్ల సంఖ్య పెంచి క్షేత్రస్థాయిలో ఒత్తిడి తగ్గించాలి**

**సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి డిమాండ్**



నల్గొండ జిల్లా వార్త మిర్రర్ ప్రతినిధి (ఏలే భాస్కర్)...

తెలంగాణలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సామాజిక ,ఆర్థిక, విద్య, ఉపాధి ,రాజకీయ ,కుల గణన సర్వేలో ఏన్యూమనేటర్ల కు ఎలాంటి ఆటంకాలు లేకుండా క్షేత్రస్థాయిలో ఒత్తిడి తగ్గిస్తూ సంఖ్య పెంచాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి డిమాండ్ చేశారు మంగళవారం దొడ్డి కొమరయ్య భవన్లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఒక ఏన్యూమనేటర్ల 175 ఇండ్లు ఇచ్చిన సమయంలో చేయడం సాధ్యం కాని పరిస్థితి ఉందన్నారు. ప్రైమరీ స్కూల్ టీచర్స్ ,అంగన్వాడి, ఆశ, ఐకెపి వివో ఏ,ఆర్ పి, గ్రామపంచాయతీ, మున్సిపాలిటీ సిబ్బంది కి మాత్రమే డ్యూటీలు వేశారని, క్షేత్రస్థాయిలో ఏన్యూమనేటర్ల సంఖ్య పెంచి ఒత్తిడి తగ్గించాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రతి ఇంటికి 30 నుండి 40 నిమిషాలు సమయం పడుతుందని, ప్రతిరోజు 10 కుటుంబాలు, సెలవు రోజుల్లో 20 కుటుంబాలు సర్వే చేయాలని ఒత్తిడికి గురి చేయడం సరికాదని అన్నారు. మధ్యాహ్నం ఒంటిగంట వరకు పాఠశాల నిర్వహించి విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వడ్డించిన తర్వాత మాత్రమే సర్వేకు వెళ్లాలంటూ ఆదేశాలిస్తున్నారని కానీ ఇది క్షేత్రస్థాయిలో అమలు సాధ్యం కావడం లేదని అన్నారు. అనారోగ్యం ఇతర కారణాలతో ఒకరోజు సర్వేలో పాల్గొనక పోయిన షోకాజు నోటీసులు ఇస్తామంటూ బెదిరిస్తూ ఆందోళనకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సర్వేకు ప్రతి కుటుంబానికి ఎంత రెమ్యునరేషన్ ఇస్తారో వెల్లడించాలని కోరారు. సర్వేకు ప్రజలందరూ సహకరించేలా ప్రభుత్వం విస్తృత ప్రచారం చేయాలని కోరారు. కొందరు వివరాలు చెప్పుకోవడానికి నిరాకరిస్తున్నారని మరికొందరు ఏన్యూమనేటర్ల ను అవమానిస్తున్నారని తెలిపారు. మరోవైపు కొందరు నేతలు సర్వేకు వచ్చిన అధికారులకు రాష్ట్ర ప్రభుత్వ హామీలపై నిలదీయాలంటూ ప్రజలను రెచ్చగొడుతున్నారని అన్నారు. ఇలాంటి ప్రతికూల పరిస్థితులను ఎదురుకోవడానికి ఏన్యూమనేటర్ల కు ప్రభుత్వం తగిన ప్రోత్సహం కల్పించాలని సూచించారు. వ్యవసాయ పనుల సీజన్, పండుగలు, పెళ్లిళ్లు ఎక్కువగా ఉన్నందున అదనంగా హై స్కూల్ టీచర్ల ను,కొద్ది మంది మాత్రమే ఆశ అంగన్వాడి వివో ఏ ఆర్పీలకు మాత్రమే డ్యూటీలు వేశారని మిగతా వారికి కూడా డ్యూటీలు వేసి ఏన్యూమనేటర్ల ను పెంచి ప్రతి ఒక్కరికి 100 ఇండ్లకు మాత్రమే సర్వే చేసే విధంగా సంఖ్యను పెంచి క్షేత్రస్థాయిలో ఒత్తిడి తగ్గించి సమగ్ర సర్వే సాఫీగా జరిగే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకొని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీ నారాయణ, జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ పాఠశాలల పేద విద్యార్థుల మధ్యాహ్న భోజనం మెనూ రేటు పెంచాలని ఎస్ఎఫ్ఐ ధర్నా



మిర్యాలగూడ నవభూమి, నవంబర్ 12:- (వార్త మిర్రర్) ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల మధ్యాహ్న భోజనం మెనూ చార్జీలు పెంచాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక సబ్ కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించి, సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకారపు నరేష్, ఖమ్మంపాటి శంకర్ మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో అనేక పోరాటాల నిర్వహించిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వం హాస్టల్లో చదివే విద్యార్థులకు మెస్ ఛార్జీలను పెంచడం జరిగిందన్నారు. మెస్ చార్జీలు పెరగడం ఎస్ఎఫ్ఐ పోరాట ఫలితమన్నారు సంక్షేమ హాస్టల్లో చదువుతున్న విద్యార్థులే ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్నారు. కానీ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు మధ్యాహ్న భోజనం మెనూ పెంచకుండా ప్రాథమిక విద్యార్థులకు రూ.4.97లతో, 6,7,8 తరగతుల విద్యార్థులకు రూ.7.45లతో 9,10 తరగతుల విద్యార్థులకు రూ.9.95లతో భోజనాన్ని అందిస్తున్నారన్నారు. దేశ రాష్ట్ర ప్రభుత్వాలు ఖైదీలకు 87 రూపాయలతో మూడు పూటల భోజనం అందిస్తున్నారన్నారు. నేటి బాలలే రేపటి పౌరులని చెప్పుకుంటూ దేశ భవిష్యత్తు తరగతి గదిలోనే రూపుదిద్దుకుంటాయని గొప్పలుగా సభలలో చెప్పుకుంటున్న ప్రభుత్వ పెద్దలు ఈ దేశ భవిష్యత్తు మార్చే విద్యార్థులకు పది రూపాయల లోపు మధ్యాహ్న భోజనం పెట్టడం సిగ్గుచేటన్నారు. తక్షణమే పేద విద్యార్థుల పట్ల సవతి తల్లి ప్రేమ చూపించకుండా మధ్యాహ్న భోజనం మెనూను పెంచాలని కోరారు. తక్షణమే విద్యాసంస్థలో ఉన్న సమస్యలను ప్రభుత్వ విద్యాధికారులు పరిశీలించి సమస్యలను పరిష్కరించాలని వారు కోరారు. మధ్యాహ్న భోజనం మెనూ పెంచకుంటే రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులతో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలోనల్లగొండ జిల్లా ఉపాధ్యక్షులు కుర్ర సైదానాయక్, రమేష్, ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ అధ్యక్షుడు జగన్, పట్టణ కార్యదర్శి న్యూమన్, దామరచర్ల మండల కార్యదర్శి వీరన్న, నాయకులు దత్తు అఖిల్ బన్నీ రమేష్ గణేష్ ప్రసన్న కవిత కావ్య నవ్య పాల్గొన్నారు.

# విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదు

**- ప్రతి గ్రామంలోని అంగన్వాడి సెంటర్ ను తనిఖీ చేస్తా**

**- గర్భిణీ స్త్రీలకు,బాలింతలకు భరోసా అంగన్వాడి కేంద్రం**

**- పిల్లల భద్రతా విషయంలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదు**

**- అంగన్వాడి కేంద్రాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి**

**- కల్వకుర్తి సిడిపిఓ టి. భాగ్యమ్మ**



కల్వకుర్తి,నవంబర్ వార్త మిర్రర్ ప్రతినిధి:- అంగన్వాడీ కేంద్రాలలో విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని కల్వకుర్తి సిడిపిఓ టీ. భాగ్యమ్మ తెలియజేశారు. కల్వకుర్తి మండలంలో ప్రతీ గ్రామంలో గల అంగన్వాడి సెంటర్ తనిఖీ చేసి బాల బాలికలు లేని అంగన్వాడి కేంద్రాన్ని గుర్తించి అంగన్వాడి కేంద్రంలో బాల బాలికలు చేరేలా తగు చర్యలు తీసుకుంటామని సిడిపిఓ టి. భాగ్యమ్మ తెలిపారు.ప్రతి అంగన్వాడి టీచర్ బాల బాలికలు లేని కేంద్రాలను గుర్తించి,ప్రతి గ్రామంలోని ప్రతి ఇల్లును సర్వే చేసి అంగన్వాడీ కేంద్రంలో వారి పిల్లలను చేర్పించేలా వారి తల్లిదండ్రులకు తగు సూచనలు చేసి చర్యలు తీసుకుంటామని తెలిపారు.ప్రతి అంగన్వాడి టీచర్ బాల బాలికలను అంగన్వాడి కేంద్రంలో చేర్పించేలా కృషి చేయాలని సిడిపిఓ తెలిపారు. అంగన్వాడి కేంద్రాన్ని సూపర్వైజర్లు క్రమం తప్పకుండా తనిఖీ చేయాలని,బాలింతలకు గర్భిణీ స్త్రీలకు అందాల్సిన పౌష్టికాహారం సక్రమంగా అందేలా చేయాలని తెలిపారు.అంగన్వాడి కేంద్రానికి వచ్చే బాలబాలికలను వారికి ఆటలతో పాటు విద్యాబుద్ధులు నేర్పించి, వారిని విద్యావంతులుగా తీర్చిదిద్దాలని అన్నారు. గర్భిణీలకు ,బాలింతలకు, అం గన్వాడి కేంద్రానికి వచ్చే పిల్లలకు ప్రతిరోజు తప్పకుండా పోషకాలతో కూడిన ఆహారాన్ని అందించాలని కోరారు.సిడిపిఓ టి.భాగ్యమ్మ సూపర్వైజర్లను,అంగన్వాడీ టీచర్లును,ఆయాలను విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.తమ పరిధిలో ఉన్న అంగన్వాడి కేంద్రాలను క్రమం తప్పకుండా సందర్శిస్తాను అన్నారు. అంగన్వాడి కేంద్రాలు కచ్చితంగా ఉదయం 9 గంటల ప్రారంభించి సాయంత్రం 4:00 వరకు తెరిచి ఉంచాలన్నారు. పిల్లలకు(విద్యార్థులకు)నాణ్యమైన భోజనం పెట్టాలని సూచించారు.ప్రభుత్వం నుంచి సరఫరా అయ్యే వాటి సరఫరాల్లో అవకతవకలకు తావు లేకుండా చూడాలన్నారు .అంగన్వాడి కేంద్రాలను పరిశుభ్రంగా ఉంచాలని దీనితోపాటు పిల్లల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలన్నారు.ప్రతి బాలింతకు,గర్భిణీ స్త్రీ కి పోషక ఆహారాలు అందించి వారికి అంగన్వాడి కేంద్రం భరోసా ఇస్తుందని కల్వకుర్తి సిడిపిఓ టీ భాగ్యమ్మ తెలిపారు.


# తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి నవంబర్ 12 చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జి బడుగు లక్ష్మయ్య అధ్యక్షత ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బక్కిని నర్సింహులు జాతీయ పార్టీ ప్రధాన కార్యదర్శి పోలిట్ బ్యూరో సభ్యులు, నన్నూరి నర్సిరెడ్డి టిటిడి బోర్డు మెంబర్, కుందరపు కృష్ణమాచారి భువనగిరి పార్లమెంట్ పాల్గొనడం జరిగింది. తదనంతరం జాతీయ పార్టీ ప్రధాన కార్యదర్శి పోలిట్ బ్యూరో సభ్యులు బక్కిని నర్సింహులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ సభ్యత్వం తీసుకున్న ప్రతి ఒక్క కార్యకర్తలకు న్యాయం జరిగే విధంగా ఐదు లక్షల వరకు ఇన్సూరెన్స్ కవరేజీ కల్పిస్తూ తీసుకున్న నిర్ణయం అభినందనియం. తెలుగుదేశం కార్యకర్తకు సమాజంలో మంచి గుర్తింపు ఉంటుంది తెలుగుదేశం పార్టీనీ ఎన్టీఆర్ 1982లో స్థాపించి తెలుగుదేశ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినటువంటి ఘనత ఎన్టీఆర్ దక్కింది.సభ్యత్వ నమోదును పెద్ద ఎత్తున చేసి ఈ మునుగోడు నియోజకవర్గం ప్రథమ స్థానంలో నిలవాలని కోరినారు. టీటీడీ బోర్డు మెంబర్ నన్నూరి నర్సిరెడ్డి మాట్లాడుతూ చేసిన కార్యకర్తగా గుర్తింపునిస్తూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జాతీయ అధ్యక్షులు వారి చలవతో నాకు తిరుమల తిరుపతి బోర్డు సభ్యునిగా అవకాశం కల్పించినందుకు ప్రత్యేకమైనటువంటి ధన్యవాదములు తెలిపినారు. పార్టీ నియమావళి ప్రకారం తెలుగుదేశం పార్టీలో రెండు సంవత్సరాలకు ఒకసారి నమోదు కార్యక్రమం ఉంటుంది అన్నారు.ఈ కార్యక్రమంలో భువనగిరి పార్లమెంట్ హడక్ కమిటీ సభ్యులు ఎండీ షరీఫ్, మోగుదాల పార్వతమ్మ, ముత్యాల పాపిరెడ్డి, వీరమల్ల అశోక్ గౌడ్, అవ్వారి సుబ్బారావు, గడ్డం కృష్ణయ్య, పుప్పాల,సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు కష్టాలు మళ్ళీ మొదలాయ్యాయి

### కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్.



వార్త మిర్రర్ కోరుట్ల, నవంబర్ 12.రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు. రైతుల రుణమాఫీ ,రైతు భరోసా, రైతుబంధు, సన్న రకం వడ్లకు బోనస్ వంటి వి ఇవ్వడం లేదని రైతులకు మద్దతుగా మంగళవారం కోరుట్ల ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసు నుండి జగిత్యాల జిల్లా కలెక్టరేట్ వరకు పాదయాత్రను నిర్వహించారు. ఈ పాదయాత్రను మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి, బి.ఆర్.ఎస్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, రాష్ట్ర మాజీ మార్క్ ఫైడ్ చైర్మన్ లోక బాబు రెడ్డి, మాజీ జెడ్పీ చైర్ పర్సన్ తులా ఉమాలు జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతుల పక్షాన పోరాడేందుకు తన ప్రాణాలైనా అర్పిస్తానని అన్నారు. రైతులకు పథకాలు అందకపోవడంతో వారు ఎన్నో అష్ట కష్టాలు పడుతున్నారని వారి కడుపు కాలుతుందని కొన్ని ప్రాంతాలలో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని, 10 ఏళ్ల తర్వాత మళ్లీ రైతులకు కష్టాలు మొదలయ్యాయి అని ఇట్టి కష్టాలను రాకుండా ఉండేందుకే రైతుల కోసం పాదయాత్ర చేస్తున్నానని అన్నారు. ప్రభుత్వం దిగివచ్చి రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు తన పోరాటం ఆగదు అన్నారు.రుణమాఫీ కానీ రైతులు పార్టీలకు అతీతంగా స్వచ్ఛందంగా పాదయాత్రలోపాల్గొని మద్దతు తెలిపారు.

# కాంగ్రెస్ వివో ఏ లకు ఇచ్చిన 20 వేల వేతన వాగ్దానాన్ని వెంటనే అమలు చేయాలి

## సిఐటియు జిల్లా గౌరవాధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ

నల్గొండ జిల్లా వార్త మిర్రర్ ప్రతినిధి (ఏలే భాస్కర్)...తెలంగాణ రాష్ట్రంలో వివో ఏలకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన 20వేల వేతన వాగ్దానాన్ని వెంటనే అమలు చేయాలని తెలంగాణ ఐకెపి వివో ఏల ఉద్యోగుల సంఘం (సిఐటియు) జిల్లా గౌరవ అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మంగళవారం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు 48 గంటల కలెక్టరేట్ ధర్నాలో భాగంగా రెండవ రోజు కలెక్టరేట్ ముందు ధర్నా చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ త్రిపాటి, డి ఆర్ డి ఓ పి డి శేఖర్ రెడ్డిలకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మహిళ సాధికారత కోసం ప్రభుత్వ పథకాల అమలు కోసం శ్రమిస్తున్న ఐకెపి వివోఏలకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానం ప్రకారం 20వేల వేతనం వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. గత ప్రభుత్వ కాలంలో సమ్మె చేస్తున్న సందర్భంగా మాకు మద్దతి ఇచ్చి మేము అధికారంలోకి వస్తే మీ సమస్యలు పరిష్కరిస్తామని చెప్పిన రేవంత్ రెడ్డి సీతక్క ముఖ్యమంత్రిగా పిఆర్ మినిస్టర్ గా ఉన్నారని అందుకోసం వెంటనే వి ఓ ఏ ల సమస్యల పరిష్కారాన్ని కృషి చేయాలని కోరారు. బకాయి ఉన్న స్త్రీ నిధి ఇన్సెంటివ్, గ్రామ సంఘం నుంచి ఇవ్వవలసిన 3వేలు వెంటనే ఇవ్వాలని కోరారు. అర్హత కలిగిన వివో ఏ లను సీసీలుగా ప్రమోషన్ ఇవ్వాలని, సెర్ప్ ద్వారా గుర్తింపు కార్డులు, యూనిఫామ్, 10 లక్షల ప్రమాద బీమా కల్పించాలని డిమాండ్ చేశారు. సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చిలుముల దుర్గయ్య




పొడిచేటి సులోచనలు మాట్లాడుతూ వివో ఏలు ఎంత కష్టపడి పనిచేసిన టార్గెట్ల పేరుతో సీసీలు ఏపీఎంలు వేధిస్తున్నారని, వివో ఏలకు సంబంధం లేని ఆన్లైన్ పనులు చేయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సీసీలు చేస్తున్న తప్పుల వల్ల అనేక మంది వి ఓ ఏ లకు వేతనాలు సకాలంలో రాక తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వివిధ కారణాల చేత తొలగించిన వివో లందరినీ వెంటనే పనిలోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. వివో ఏల సమస్యలు పరిష్కరించకపోతే భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఉద్యమాలకు సిద్ధమవుతామని హెచ్చరించారు.ఈ ధర్నా కార్యక్రమంలో యూనియన్ జిల్లా నాయకులు జిల్లా లలిత, ఎం మంగమ్మ, కె రేణుక, నగేష్,ఆర్ బాలకృష్ణ ,అహల్య, నాగమణి,పి పద్మావతి, సువర్ణ, వి పద్మ, సుమీల పుష్పలత, ఆర్.బి నాయక్ సైదులు,తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి ని చూసి ఓర్వలేక అడ్డుకుంటున్న సబితమ్మ

## మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం అభివృద్ధి కావడం సబితా ఇంద్రా రెడ్డి కి ఇష్టం లేనట్టుంది. : మాజీ జెడ్పిటిసి సభ్యులు బొక్క జంగారెడ్డి

కందుకూరు ప్రతినిధి వార్త మిర్రర్ నవంబర్ 12 : కందుకూరు మండల్ కేంద్రం లో మాజీ జెడ్పిటిసి సభ్యులు బొక్క జంగారెడ్డి ఆధ్వర్యంలో కార్యకర్తల తో సమావేశం నిర్వహించి టిఆర్ఎస్ పార్టీ వాళ్ళు ప్రజలకు చేసిన ద్రోహం గురించి నిలదీయడం జరిగింది. ఈ సందర్బంగా మాట్లాడుతూ మన మహేశ్వరం నియోజకవర్గం అభివృద్ధి లక్ష్యం గా తెలంగాణ ముఖ్యమంత్రి అభివృద్ధి ప్రదాత టైగర్ ఏనుమల రేవంత్ రెడ్డి నియోజకవర్గం ఇంచార్జి మాజీ ఎమ్మెల్యే కిచ్చేనా గారి లక్ష్మారెడ్డి పని చేస్తున్నారు. ప్రపంచ స్థాయి లో మన ముచర్ల స్కిల్ యూనివర్సిటీ,ఇంటిగ్రేటెడ్ సిటీ, ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియం గురించి చర్చించే విదంగా చెయ్యాలని పని చేస్తున్నారు మహేశ్వరం నియోజకవర్గం, మరియు ముఖ్యంగా కందుకూరు మండలం అభివృద్ధి కావడం నియోజకవర్గం ఎమ్మెల్యే సబితమ్మ కి ఇష్టం లేనట్టుంది స్కిల్ యూనివర్సిటీ వస్తే యువత కీ ఉపాధి అవకాశాలు దొరుకాతయి మూడు వందల(300) ఫిట్ల రోడ్ మెట్రో ట్రైన్ ఇవ్వన్ని వస్తే అభివృద్ధి జరిగి ఇక్కడ ప్రజలు అందరు కూడా మిమ్మల్ని తరిమి తరిమి కొడతారని ఓటు రాజకీయం కోసం ఇవన్నీ డ్రామాలు ఆడుతున్నారని ప్రజలను ఎదో ఒక్కటీ చెప్పి మభ్యపెట్టి భయభ్రాంతులకు గురిచేస్తున్నారు ఆనాడు పవర్ గ్రిడ్ పేరుతో



కందుకూరు మండలం లోని వ్యవసాయం చేసే పొలాల్లో పందిరి వేసినట్టుగా తీగల ను అల్లి రైతుల పొట్టగొట్టి ఈనాడు దయ్యాలు వేదాలు వళ్ళించినట్టు ఉంది పార్మసిటీ పేరు తో మీరు ఆనాడు కెసిఆర్ కెటిఆర్ తో కలిసి మీరు ఆడినా డ్రామాలు మాకు తెలియవా సబితమ్మ అని ఈ సందర్బంగా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో లిమాజీ వైస్ ఎంపిపి ప్రభాకర్ రెడ్డి,మండల్ కో -ఆర్డినేటర్ మొహమ్మద్ అఫ్జల్ బేగ్. మాజీ యూత్ అధ్యక్షులు డిల్లి శ్రీధర్ ముదిరాజ్, కంబాల పల్లి విష్ణువర్ధన్ రెడ్డి,బుక్క పాండు రంగారెడ్డి,వరికుప్పల బాబు,డిల్లి కృష్ణ, గాదె కుమార్, సోషల్ మీడియా అధ్యక్షులు ఎగ్గిడి జగదీశ్, సంఘం మహేందర్, డిల్లి. పరమేష్,విగ్నేష్,శ్రీరాములు, రాజు జాపల శంకర్,లక్ష్మణ్, తదితరులు పాల్గొనడం జరిగింది



## ఆలోచన విధానంలో మార్పు వస్తే విజయం మీదే

### -కలలు కనాలి - సాకారం కోసం కష్టపడాలి.

### -బుద్వేల్ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల విద్యార్థులతో కె ఎల్ ఆర్

వార్త మిర్రర్ ( రంగారెడ్డి జిల్లా ప్రతినిధి.. ధనుంజయ్ నేత ) .. నవంబర్ 12 ==

మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం చెప్పినట్టు కలలు కనండి వాటిని సాకారం చేసుకోనే దిశగా విద్యార్థులు కష్టపడాలని మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి సూచించారు. రంగారెడ్డి జిల్లా బుద్వేల్‌లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యార్థులతో మమేకం అయ్యారు. కె ఎల్ ఆర్ ట్రస్టు నిర్వహించే లీడ్ ఇండియా ప్రోగ్రాంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న లక్ష్మారెడ్డి మాట్లాడుతూ... ఉన్నతమైన లక్ష్యాలతో కష్టపడి చదివితే తప్పకుండా విజయం వరిస్తుంద న్నారు .పేదరికం పోవాలన్నా... గొప్ప వ్యక్తులుగా కావాలన్నా.చదువు ఒక్కటే మార్గం అన్నారు నలుగురికీ ఉపాధి కల్పించే పారిశ్రామిక వేత్తలుగా తయారు కావాలని విద్యార్థులకు కె ఎల్ ఆర్ సూచించారు.

## తెలంగాణ చేనేత ఐక్య వేదిక ప్రింట్ మీడియా ప్రచార కార్యదర్శిగా అంజన్ కుమార్

### పద్మశాలి, చేనేత సమస్యలపై శాయ శక్తుల కృషి చేస్తా

### తెలంగాణ ఐక్యవేదిక ప్రచార కార్యదర్శి ముసిని అంజన్ కుమార్



దేవరకొండ నవంబర్ 12 వార్త మిర్రర్

తెలంగాణ ఐక్యవేదిక ప్రింట్ మీడియా ప్రచార కార్యదర్శిగా దేవరకొండ పట్టణం వాసి ముసిని అంజన్ కుమార్ ను నియమిస్తున్నట్లు తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు రాపోలు వీర మోహన్ ఒక ప్రకటనలో తెలియజేశారు ప్రచార కార్యదర్శిగా నియమింపబడిన ముసిని అంజన్ కుమార్ దేవరకొండ నియోజకవర్గం లో గత 30 సంవత్సరాల నుండి అందరికీ అందుబాటులో ఉంటూ విశేష అనుభవం కలిగిన పత్రికా విలేకరిగా పని చేస్తూ, అందరికి సుపరిచితుడై కలిసిమెలిసి ఉంటూ, తోటి మిత్రులకు, అందరికీ అన్ని విషయాలలో శైలిలో సహాయం చేస్తుంటారు. ఈ సందర్భంగా ముసిని అంజన్ కుమార్ మాట్లాడుతూ.. తెలంగాణ చేనేత ఐక్యవేదికలో నన్ను ప్రచార కార్యదర్శిగా నియమించి నందుకు రాష్ట్ర అధ్యక్షులు రాపోలు వీర మోహన్ తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర సలహాదారుడు సిరిపోతు శ్రీరాములకు లకు కృతజ్ఞతలు, ధన్యవాదములు తెలియజేస్తూ నాయొక్క పదవికి శ్రద్ధతో శాయ శక్తుల కృషి చేస్తానని, పద్మశాలి జాతి శ్రేయస్సు కోసం ఎల్లవేళలా పాటుపడతానని అన్నారు పద్మశాలి, చేనేత సమస్యల పట్ల తక్షణం స్పందించి ముందుంటానని ఈ సందర్భంగా ఆయన అన్నారు..



## లాలాగూడ నూతన ఇన్స్ పెక్టర్ కలమల రఘుబాబు భాధ్యతలు స్వీకరణ

సికింద్రాబాద్, నవంబర్ 12.. లాలాగూడ నూతన ఇన్స్ పెక్టర్ గా కలమల రఘుబాబు మంగళవారం భాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్సైలు కిషోర్ కుమార్, షాహిద్, నాగరాణి ఆయనకు పుష్పగుచ్చాన్ని అందజేసి వెల్కమ్ చెప్పారు. 2007 బ్యాచ్ కు చెందిన రఘుబాబు నగరంలోని సుల్తాన్ బజార్ డిఐగా పని చేశారు. అనంతరం మల్టిజోన్...2లో ఇన్స్ పెక్టర్ గా ఉన్నారు. ఇక్కడ పనిచేసిన కరుణాకర్ రెడ్డి సీసీఎస్ కు బదిలీపై వెళ్లగా ఆయన స్థానంలో రఘుబాబు వచ్చారు. ప్రజల భాగస్వామ్యంతో శాంతిభద్రతల పరిరక్షణ కోసం కృషి చేస్తానని ఇన్స్ పెక్టర్ రఘుబాబు పేర్కొన్నారు.



## జీడిపల్లి లో కేంద్ర బృందం పర్యటన

కల్వకుర్తి నవంబర్ వార్త మిర్రర్ ప్రతినిధి:-కల్వకుర్తి మండలం జీడిపల్లి గ్రామంలో కేంద్ర బృంద సభ్యులు పర్యటించారు. కల్వకుర్తి మండలం లో జీడిపల్లి, లింగాల మండలం లో అంబడిపల్లి, కుండలపల్లి గ్రామాలను 2021-22లో సంసద్ ఆదర్శ గ్రామీణ యువజన పథకంలో అప్పటి పార్లమెంటు సభ్యులు రాములు చేర్చారు. అయితే సోమవారం సెంట్రల్ అకాడమిక్ మానిటరింగ్ కోఆర్డినేటర్ బృంద సభ్యులు జీడిపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించడం జరిగింది. ఇప్పటి వరకు గ్రామంలో చేపట్టిన వివిధ పనుల వివరాలు కేటాయించిన నిధులు ఆరాతీశారు. సెంట్రల్ అకాడమీ కోఆర్డినేటర్ సురేష్, అడిషనల్ డిఆర్డిఓ రాజేశ్వరి, మిషన్ భగీరథ డిఈ సంధ్య రాణి, ఎంపీడీఓ వెంకటరాములు,ఫీల్డ్ అసిస్టెంట్ శేఖర్, మాజీ సర్పంచ్ కల్పన, వివిధ శాఖ అధికారులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబానికి చల్మెడ పరామర్శ.

వార్త మిర్రర్ మేడిపల్లి ప్రతినిధి నవంబర్12:

జగిత్యాల జిల్లా మేడిపల్లి మండల కేంద్రానికి చెందిన సీనియర్ నాయకుడు రావు శ్రీనివాస్ రావు తండ్రి రాజేశ్వరరావు ఇటీవల అనారోగ్యం మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను మంగళవారం రోజున బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలియజేశారు. వారి వెంట నాయకులు అజిత్ రావు, రాజా గౌడ్, గణేష్, వెంకటేష్, తదితరులు ఉన్నారు.



సాయిబాబా ఆలయాలలో మిర్యాలగూడ నవంబర్ 12:- వార్త మిర్రర్)

హనుమాన్ పేట షిరిడి సాయిబాబా ఆలయంలో కార్తీకమాస పర్వదినాన్ని పురస్కరించుకొని మంగళవారం ఏకాదశి రోజున సామూహిక శ్రీ సత్యనారాయణస్వామి వ్రతాలను నిర్వహించినట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఆలయ ప్రధాన అర్చకులు గోవింద్ పాండే శ్రీ సత్యనారాయణ స్వామివారి పూజా కార్యక్రమాలను భక్తులచే అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. సామూహిక వ్రతానికి దంపతులు, భక్తులు అధిక సంఖ్యలో స్వామివారి పూజలో కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు వెంకటేశ్వర్లు, గంధం సైదులు, పద్మ, శోభారాణి, కిరణ్, ధనలక్ష్మి, నాగమణి, విజయలక్ష్మి పాల్గొన్నారు.



## జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం

### -తర్నికల్ గ్రామ జగిర్దార్ భూ బాధితులు

కల్వకుర్తి నవంబర్ 12 వార్త మిర్రర్ ప్రతినిధి:-కల్వకుర్తి మండలంలోని తర్నికల్ గ్రామంలో 250 ఎకరాల భూమిని 120 మంది రైతుల పోలాలను అన్యాయంగా కొంతమంది పెత్తందార్లు కబ్జాకు గురి చేస్తున్నారని,ఈరోజు తర్నికల్ గ్రామ రైతులు నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.కలెక్టర్ రైతులను వివరాలను అడిగి తెలుసుకొని ఎమ్మార్వో దగ్గర నుండి ఫైల్ తెప్పించుకొని రైతుల భూములను వివరించి రైతులకు న్యాయం జరిగే విధంగా చేస్తానని సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో తర్నికల్ రైతులు కిరణ్ కుమార్ రెడ్డి,నబి రసూల్,బి. శ్రీశైలం,అంజయ్య, వెంకటయ్య, దాసు, ఆంజనేయులు,వడ్డే మల్లయ్య, ఖదీర్,సక్రు నాయక్,రెడ్యా నాయక్, గంగపురం తిరుమలేష్,మల్లేష్, పగుడాల వంశీ,తిరుపతయ్య,జి సంతోష్,నరేష్, మహేష్ ,అల్వాల్, బలరాం,యాదవ దాస్,మల్లయ్య. పర్వతాలు, కొంగళ్ళ మల్లేష్,గోపాల్ నాయక్, రాజు నాయక్,పాండు నాయక్,అంజయ్య,సాకలి తిరుపతయ్య,కృష్ణయ్య,దాసరి సత్యనారాయణ ,రైతులకు మద్దతుగా గ్రామస్తులు సర్పంచ్ తాళ్ల పండు గౌడ్,గొడుగు భానుచందర్, మాజీ ఎంపిటిసి గోరేటి శ్రీనివాస్, ఎండి రుక్మద్దీన్,టి.వెంకటయ్య గౌడ్, సురేష్ గౌడ్,మేరే శ్యాంసుందర్,కొంక అరవింద్ గౌడ్,భాస్కర్ గౌడ్, నరేందర్,భారీ ఎత్తున పాల్గొన్నారు.



## గంగుల గోవర్ధన్ రెడ్డి కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ నాయకులు

వార్త మిర్రర్ ( రంగారెడ్డి జిల్లా ప్రతినిధి.. ధనుంజయ్ నేత ) .. నవంబర్ 12 ==

మహాత్మా గాంధీ లా కాలేజ్ చైర్మన్ లిగంగుల గోవర్ధన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా వారికి శాలువాతో సత్కరించి లిజన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన లి పీసీసీ సభ్యులు దేప భాస్కర్ రెడ్డి టీపీసీసీ తెలంగాణ రాష్ట్ర ప్రచార కమిటీ సభ్యులు సామిడి గోపాల్ రెడ్డి తెలంగాణ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర సెక్రటరీ సామిడి చరణ్ రెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు



## అల్లీపూర్ ఎఫ్ పిఓ వరి కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 12

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం అల్లీపూర్ ఎఫ్ పి ఓ వరి కొనుగోలు కేంద్రాన్ని జగిత్యాల అడిషనల్ కలెక్టర్ బి ఎస్.లత తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు సెంటర్ ఎలా నడుస్తుంది, ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని రైతులను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో మొట్టమొదటి సరిగా రైతులకు కొనుగోలు కేంద్రాన్ని ఇవ్వమని అడిగితే ఇవ్వడం జరిగింది అన్నారు. కావున సక్రమంగా నిర్వహించాలని చెప్పారు. అనంతరం ఎఫ్ పిఓ చైర్మన్ అత్తినేని శంకర్ మాట్లాడుతూ ఇక్కడ తేమ శాతం 17 వచ్చిన వెంటనే కాంట చేసి మిల్లుకు పంపిస్తున్నామని రైతులు మాకు సహకరిస్తున్నారని, రైతులు ఏర్పాటు చేసుకున్న కొనుగోలు కేంద్రం కావున పూర్తి స్థాయిలో రైతులకు, మరియు ప్రభుత్వ విధానాలకు అనుగుణంగా నడుచుకుంటామని అసిస్టెంట్ కలెక్టర్ కి వివరించారు. ఇట్టి కార్యక్రమం లో ఆర్ డి ఓ, డి ఏ ఓ, తహసీల్దార్ ఖయ్యూమ్ , ఏఈఓ సుమలత, సి.ఈ.ఓ రాకేష్, డైరెక్టర్ లు, రైతులు పాల్గొన్నారు.



## కులగణ సర్వేను పరిశీలించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

వార్త మిర్రర్ ( రంగారెడ్డి జిల్లా ప్రతినిధి.. ధనుంజయ్ నేత ) .. నవంబర్ 12 ==

మహేశ్వరం నియోజకవర్గం లోని కందుకూరు మండలం అగర్మియా గుడాలో చేపడుతున్న కూలగన సర్వేని, అట్టి ఫారం లో ఉన్న ప్రశ్నలని పరిశీలించిన మన మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గ శాసనసభ్యురాలు పి.సబితా ఇంద్రారెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ అవసరంలేని ప్రశ్నలకు సమాధానాలు చెప్పనవసరం లేదని ఎలాంటి ప్రూఫ్ లు కూడా చూపించవద్దని సబితా ఇంద్రారెడ్డి తెలిపారు.వీరి ముసుగులో సైబర్ నేరగాళ్లు కూడా ఇంటికి రావచ్చని జాగ్రత్తగా ఉండాలని ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కందుకూరు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రైస్ మిల్లుల సైలోస్ ధాన్యంతో నిండి ఉన్నాయి... నిల్వకు స్థలం లేదు

## లివారంలో 2 రోజులు హార్వెస్టింగ్ హాలిడే ఇవ్వాలి

లిసబ్ కలెక్టర్ నారాయణ అమిత్ కు రైస్ మిల్లర్ల వినతి

మిర్యాలగూడ , నవంబర్ 12:-( వార్త మిర్రర్)వారంలో ఒకట్రెండు రోజులు వరికోతలకు హాలిడే రైస్ మిల్లులకు ఇవ్వాలని కోరుతూ మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం.నారాయణ అమిత్ కు రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కర్నాటి రమేష్,మిర్యాలగూడ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గౌరు శ్రీనివాస్ ల ఆధ్వర్యంలో ప్రతినిధులు మిల్లర్లు వినతి పత్రం మంగళవారం అందజేశారు.ఈ సందర్భంగా రమేష్, శ్రీనివాస్ లు మాట్లాడుతూమిర్యాలగూడ పరిసర ప్రాంతాల మిల్లులకు సన్న ధాన్యం ట్రాక్టర్లు అధికంగా రావడం వల్ల దిగుమతి చేసుకోని డ్రై చేయడానికి వీలు లేనంత ధాన్యంవస్తుందని, అన్ని రైస్ మిల్లులలో సైలోస్ నిండి ఉండడంతో అవి పూర్తిస్థాయిలో ఖాళీ చేయాలన్నారు. సైలోస్ ఖాళీ చేయని పక్షంలో అందులో ఉన్న ధాన్యం రంగు మారి పెద్ద ఎత్తున రైస్ మిల్లర్లకు నష్టం వచ్చే అవకాశం ఉందన్నారు. వారానికి ఒకరోజు లేదా రెండు రోజులు వరికోతలకు కు హాలిడే (సెలవు) ఇప్పించాలని సబ్ కలెక్టర్ ను కోరారు. మిల్లర్ల ఇబ్బందులను గుర్తించి సైలోస్ ధాన్యం ఖాళీ చేసి తిరిగి నింపడానికి ఒకటీ రెండు రోజుల సమయం పడుతుందని, ఆ సమయంలో రైతులు ధాన్యం తీసుకొచ్చినట్లయితే కొనుగోలు చేయకుంటే రైతుల నుంచి వివాదాలు వచ్చే అవకాశం



ఉందన్నారు. రైతులు వరికోతలు వారానికి ఒక రోజు లేదా రెండు రోజులు ఆపే విధంగా చర్యలు తీసుకోవాలని, రైస్ మిల్లర్లు నష్టపోకుండా చూడాలని సబ్ కలెక్టర్‌ను కోరారు. కార్యక్రమంలో వెంకటరమణ చౌదరి బాబి, కోశాధికారి చిల్లం చర్ల శ్రీనివాస్, మాజీ కార్యదర్శి జయిని ప్రకాష్ లున్నారు.



## ఉత్తర దక్షిణ దేశాల మధ్య అసమానతలు రూపుమాపడానికి ప్రపంచ దేశాలకు దారి చూపెడుతుంది

### పుస్తకం సమీక్షలో ప్రొఫెసర్ కొండా నాగేశ్వరావు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ నవంబర్ 12.... ప్రపంచ సంపన్న ఉత్తర దేశాలు అభివృద్ధి చెందున్న దక్షిణ పేద దేశాలపై ఆర్థిక ఆంక్షల పేరుతో సామాజిక ఆర్థిక రాజీకీయ సాంస్కృతిక సాంకేతిక వివక్షత కు పాల్పడుతూ ప్రేరేపిస్తూ మూడవ ప్రపంచ యుద్దనికి దారితిస్తున్నాయని ఉస్మానియా యూనివర్సిటీ ఇంగ్లీష్ డిపార్ట్మెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కొండా నాగేశ్వరావు ఆరోపించారు .ప్రొఫెసర్ డాక్టర్ గాలి వినోద్ కుమార్ రచించిన ఉత్తర దక్షిణ దేశాల మధ్య ఉన్న అసమానతలు ఆ దేశాలు ఎదుర్కొనే సవాళ్లు అనే పుస్తకాన్ని మంగళవారం అర్ట్స్ కాలేజీ న్యూ సెమినార్ హాలో ఓయూ విదర్థులు స్కాలర్స్ ఏర్పాటు చేసిన పుస్తకాని సమీక్షించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతు ఉస్మానియా యూనివర్సిటీ చరిత్ర బహుశా ఐక్యరాజ్య సమితి సెక్రటరీ జనరల్ ముందు మాట వ్రాసిన మొదటి పుస్తకం ఇదేనని ప్రపంచంలోని దక్షిణ దేశాలు ఎదుర్కొంటున్న అనేక సమస్యల పరిష్కారం ఈ పుస్తకం లో ఉన్నాయని దక్షిణ భారత దేశం ఉత్తరాది పాలకుల వివక్షత గురించి కూడా వివరించారని ప్రొఫెసర్ గాలి వినోద్ కుమార్ కృషిని అభినంది%శీ%చారు. ఈ కార్యక్రమానికి ఓయూ స్కాలర్ బద్రి అధ్యక్షత వహించిగా విద్యార్థులు స్కాలర్స్ పాల్గొన్నారు.



## రైతు వేదిక వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా వ్యవసాయ అధికారి

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 12

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం అల్లిపూర్ గ్రామ రైతు వేదికలో జరిగిన వీడియో కాన్ఫరెన్స్ మీటింగ్ కు జిల్లా వ్యవసాయ అధికారి సిహెచ్ రామచందర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రైతుల ఉద్దేశించి మాట్లాడడం జరిగింది. అల్లీపూర్ ఎఫ్ పి ఓ వడ్ల కొనుగోలు కేంద్రంలో అడిషనల్ కలెక్టర్ బీఎస్ లతా,ఆర్డీవో , డిఏఓ సిహెచ్. రామచంద్రం వరి కొనుగోలు సందర్శించి వచ్చి రైతుల సమస్యలు తెలుసుకోవడం జరిగింది, మరియు కొనుగోలు ప్రక్రియ వేగావంతం చేయవలసిందిగా ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సెంటర్ ఇన్చార్జ్,ఏఈవో సుమలత మరియు రైతులు పాల్గొనడం జరిగింది.



## ధాన్యం కొనుగోలులో ఇబ్బందులు కలిగిస్తే చర్యలు - ఎస్పీ పవార్

మిర్యాలగూడ నవంబర్ 12:-( వార్త మిర్రర్ ప్రతినిధి)

రైతుల ధాన్యం కొనుగోలు విషయంలో రైతులకు ఇబ్బందులు కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని నల్గొండ జిల్లా పోలీసు సూపరింటెండెంట్ శరత్ చంద్ర పవార్ హెచ్చరించారు. మంగళవారం మిర్యాలగూడ పరిసర ప్రాంతాలలో పలు రైస్ మిల్లులను సందర్శించి ఇబ్బందులను రైతులను అడిగి తెలుసుకున్నారు. మిల్లు వద్దకు వచ్చిన ధాన్యాన్ని వెంటనే మిల్లర్లు కొనుగోలు చేయాలని సూచించారు. ఏ రోజు ధాన్యం వస్తే అదే రోజున వచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని, రైతులకు ఎదురు చూస్తూ ఉంటే చర్యలు తీసుకుంటామన్నారు. కొనుగోలు విషయంలో రైతులకు మోస%శీ% చేస్తే క్రిమినల్ చర్యలు తీసుకుంటామన్నారు. సకాలంలో ధాన్యం కొనుగోలు చేసి రైతులకు సహకరించాలని కోరారు. ఆయన వెంట డిఎస్పి కె.రాజశేఖర్‌రాజు, రూరల్ సిఐ కె.వీరబాబు, ఎస్ఐలు కృష్ణయ్య, వెంకటేశ్వర్లు ఉన్నారు.



## అండర్-19 సబితా హ్యాండ్ బాల్ జాతీయ స్థాయి ఎన్నిక

### బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సబితను సత్కారించిన నాయకులు

దేవరకొండ నవంబర్ 12 వార్త మిర్రర్ ::దేవరకొండ పట్టణంలో బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నేరేడుగొమ్ము మండలంలో వున్నా మోడల్ స్కూల్ కు చెందిన సబితా అండర్-19 హ్యాండ్ బాల్ జాతీయ స్థాయిలో ఎన్నిక అయినందుకను బిసి సంక్షేమ నాయకులు షాల్వతో సత్కారించి శుభాకాంక్షలు తెలిపినారు. ఈ సందర్బంగా బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి సామాజిక వెత్త డాక్టర్ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడు మహిళలు కృషి పట్టుదలతో అని రంగాలలో ముందు ఉండాలని సబితా అండర్ 19 లో జాతీయ స్థాయిలో విజయం సాధించి పట్టణానికి దేశానికి తల్లితండ్రులకు గురువులకు సంఘానికి సమాజానికి సమాజాశ్రేయసుకు సహకరిగా వుంటూ ముందు ముందు అనేక రకమైన జాతీయ అంతర్జాతీయ అవార్డు రివార్డులు పొందుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఏకుల రాజారావు, చోల్లేటి భాస్కర్ చారి , రెడ్డి కోటేశ్వరరావు, లావుడి భాషా నాయక్,కొర్ర కిషన్ నాయక్, చెరిపల్లి జయలక్ష్మి , ప్రిన్సిపాల్ లాలు నాయక్, పిటి శ్రీనివాస్, కూరెళ్ల కృష్ణమ చారి,తూటపల్లి శ్రీను, టాప్పి సంఘం రాములు, రాసమల్ల నాగయ్య,కిషన్ లాల్, కుంభం బాలచందర్ గౌడ్,మేడార సంఘం వెంకటయ్య, గౌరోజు బ్రహ్మాచారి మరియు తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంప్

మిర్యాలగూడ నవంబర్ 12:-( వార్త మిర్రర్ ప్రతినిధి) నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆధ్వర్యంలో నల్గొండ కేంద్ర, మిర్యాలగూడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రుల వైద్యుల, ఐఎంఎ, అపోలో, మెడకవర్ ప్రైవేట్ ఆసుపత్రుల సహకారంతో మిర్యాలగూడ, దేవరకొండ సబ్ డివిజన్ పోలీస్ సిబ్బందికి మంగళవారం మిర్యాలగూడ పట్టణంలోని ఎంవిఆర్ ఫంక్షన్ హాల్లో మెగా హెల్త్ క్యాంపును నిర్వహించారు. వైద్య శిబిరంలో మిర్యాలగూడ, దేవరకొండ డిఎస్పిలు కె.రాజశేఖర్ రాజు, జి. గిరిబాబు, మిర్యాలగూడ ఒన్, టూ టౌన్ సిఐలు కోట కరుణాకర్, పి.నాగార్జున, మిర్యాలగూడ రూరల్ సీఐ కె.వీరబాబు, హాలియా, సాగర్, డిండి సిఐలు జనార్ధన్, బిసన్న, యస్.సురేష్ 292 మంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. శిబిరంలో పోలీస్ సిబ్బందికి పరీక్షలు చేసి సంబంధిత మందులు అందజేశారు.




## ఆల్ ఇండియా సమత సైనిక్ దళ్ నూతన కార్యాలయం ప్రారంభం

దేవరకొండ నవంబర్ 12 వార్త మిర్రర్ :

దేవరకొండలో నూతనంగా ప్రారంభించిన డివిజన్ ఆఫీసు అడ్వకేట్ నక్క వెంకటేష్ ని సన్మానించిన ఆల్ ఇండియా సమత సైనిక్ దళ్ సభ్యులుఆల్ ఇండియా సమత సైనిక్ దళ్ దేవరకొండ నియోజకవర్గ కన్వీనర్ జిల్లా రాములు ఆధ్వర్యంలో నక్క వెంకటేష్ ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించడం జరిగింది బాబాసాహెబ్ అంబేద్కర్ చేత స్థాపించబడిన ఆల్ ఇండియా సమత సైనిక్ దళ్. సంస్థని గ్రామస్థాయిలో పూర్తిస్థాయిలో వర్తింపచేయాలని యువతకు రాజ్యాంగ హక్కులు తెలిసే విధంగా కార్యక్రమాలు నిర్వహించాలని పలు అంశాల గురించి చర్చించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ స్టేట్ జాయింట్ సెక్రెటరీ దళిత రత్న డాక్టర్ బుర్రి వెంకన్న గారు జిల్లా కన్వీనర్ దళిత రత్న మద్దిమడుగు బిక్షపతి గారు. డివిజన్ ఉపాధ్యక్షులు ఏ కుల అంబేద్కర్ మద్దిమడుగు నరేందర్ డివిజన్ కార్యదర్శి కండెల వెంకన్న కొండమల్లె పల్లి. మండల కన్వీనర్ మేదరి ప్రసాద్ పాల్వాయి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్ తెలంగాణ ప్రజల కోసం కంటి వెలుగు..! నేడు తన స్వగ్రామ ప్రజల కోసం ర్యాకల శ్రీనివాస్ కంటి వెలుగు

### కంటి చూపు సమస్యలతో బాధపడుతున్న నా గ్రామ ప్రజలకు నేను అండగా ఉంటా: డా, ర్యాకల శ్రీనివాస్




యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్)

భువనగిరి మండలం తాజ్పూర్ గ్రామంలో నేడే ఉచిత కంటి వైద్య శిబిరాన్ని తన సొంత నిధులతో ప్రారంభించనున్న డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ తాజ్పూర్ గ్రామపంచాయతీ వద్ద డాక్టర్ సుమంత్ కంటి దవఖాన వారిచే తాజ్పూర్ నివాసి డా, ర్యాకల శ్రీనివాస్ ఆధ్వర్యంలో తాజ్పూర్ గ్రామంలో ఉచిత“కంటి వెలుగు”కార్యక్రమాన్ని చేపట్టారు కంటి వెలుగు పరీక్షల్లో దూరం చూపు దగ్గర చూపు ఏదైనా అద్దాలు అందజేయాలని డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ తెలియజేశారు నాడు కెసిఆర్ రాష్ట్ర ప్రజల కోసం కంటి వెలుగు కార్యక్రమానికి చేపట్టారు నేడు తన స్వగ్రామం కోసం కంటి వెలుగు కార్యక్రమాన్ని డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ నిర్వహించడం గ్రామ ప్రజలు యాదాద్రి భువనగిరి జిల్ల ప్రజా ప్రతినిధులు హర్ష వ్యక్తం చేస్తున్నారు



## పట్టుబడిన మద్యం ధ్వంసం

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి నవంబర్ 12


చౌటుప్పల్ పోలీస్ స్టేషన్ పరిధి లో వివిద గ్రామలలోని 35 కేసులకు సంబంధించి ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో సీజ్ చేసిన 160 లీటర్లు బీర్లు,70 లీటర్లు లిక్కర్ మొత్తం 230 లీటర్ల మద్యాన్ని సోమవారం రోజున గోల్డెన్ ఫారెస్ట్ భూమిలో పెద్ద ఇంకుడు గుంత తీసి అధికారులు మద్యాన్ని పారబోయడం జరిగింది.మద్యం విలువ సుమారు రూ 1,50,000/- ఉంటుందని అన్నారు. ఎవరైనా అక్రమంగా మద్యం అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఆఫీసర్ ఎస్ సైదులు, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సిఐ శంకర్ చౌటుప్పల్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ జి మన్మధ కుమార్, ఎస్సై కనకటి యాదగిరి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..



## కాచరాజు పల్లి లో పత్తి కూలీల ఆటో బోల్తా ఆటో బ్రేకులు ఫెయిల్ ఇద్దరి పరిస్థితి విషమం

నేరేడు గొమ్ము నవంబర్ 12 వార్త మిర్రర్ :నేరేడు గొమ్ము మండలం కాచరాజు పల్లి గ్రామంలో మంగళవారం నాడు పత్తి కూలీలతో వెళుతున్న ఆటో ప్రమాదానికి గురైంది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మాచర్ల మండలం రాయవరం గ్రామానికి చెందిన 20 మంది కూలీలు దేవరకొండ నియోజకవర్గం నేరేడు గొమ్ము మండలం కాచరాజు పల్లి గ్రామంలో పత్తి తీయడానికి రెండు ఆటోలు ప్రయాణిస్తున్న కూలీలు. అందులో ఒక ఆటో కాచరాజుపల్లి గ్రామ సమీపంలో మూలమలుపు వద్ద బ్రేక్ లు ఫెయిల్ అవ్వడంతో అదుపుతప్పి ఆటో పల్టీలు కొట్టడంతో అందులో ప్రయాణిస్తున్న కూలీలు ప్రమాదానికి గురయ్యారు. ఈ ప్రమాదంలో గాయపడిన వారిని దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా గాయపడిన వారిలో మాచర్ల మండలం రాయవరం గ్రామానికి చెందిన కళావతి (60) తలకు తీవ్ర కాగా, కుడి చేయి విరగగా ఆమె పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ కు తరలించారు. ఎత్తురమ్మ (50) తలకు బలమైన గాయం కావడంతో ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఉన్నారు. మిగతా వారికి స్వల్ప గాయాలతో బయటపడ్డారు. ఆటోలో ప్రయాణిస్తున్న వారంతా కాచరాజు పల్లి గ్రామంలో వారి బంధువుల పొలంలో పత్తి తీయడానికి మాచర్ల నుండి కాచరాజు పల్లి గ్రామానికి వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది అని ఆటోలో ప్రయాణిస్తున్న వారు తెలిపారు.

## విప్’లుగా గణబాబు, వేపాడ చిరంజీవి



విశాఖపట్నం వార్త మిర్రర్ శాసనసభ విప్ గా విశాఖ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గణబాబును ప్రభుత్వం నియమించింది. శాసన మండలిలో విప్ ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావుకు అవకాశం కల్పించింది. ఈ మేరకు మంగళవారం ఉత్తర్వులు జారీ అయ్యాయి. గణబాబు నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలవగా.. 2017 నుంచి 2019 వరకు విప్ గా పనిచేశారు. వేపాడ చిరంజీవి 2023 మార్చిలో జరిగిన ఉత్తరాంధ్ర పట్టభద్రుల శాసన మండలి ఎన్నికలలో గెలుపొందారు.

## కింగ్ జార్జి ఆసుపత్రి, లో సమగ్ర క్యాన్సర్ స్క్రీనింగ్ ప్రోగ్రాంలో



విశాఖపట్నం వార్త మిర్రర్ ఈ నెల 14 వ తేది నుండి ప్రారంభం కానున్న 3.0 సమగ్ర క్యాన్సర్ స్క్రీనింగ్ ప్రోగ్రాంలో గుర్తించబడిన అనుమానితులకు నిర్ధారణ పరీక్షలు నిర్వహించడానికి ప్రివెంటివ్ అంకాలజీ ఓ.పి. నంబరు:40 ని, కె.జి.హెచ్. సి ఎస్ ఆర్ బ్లాక్ లో లో కె.జి. హెచ్. సూపరింటెండెంట్ డా?పి. శివానంద గారు, ఆంధ్ర మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డా?.జి. బుచ్చిరాజు గారు ఈ రోజు అనగా 12.11.2024 వ తేదిన ప్రారంభించారు. ఈ ఓ.పి. ప్రతీ మంగళవారం మరియు గురువారం నిర్వహించబడుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కె.జి.హెచ్. ప్రివెంటిల్ అంకాలజీ యూనిట్ నోడల్ ఆఫీసర్ డా? కె.సాయి షష్మ, మెడికల్ అంకాలజీ విభాగధిపతి డాఎఎ కె.శిల్ప, రేడియాషెన్ అంకాలజీ విభాగాధిపతి డాఎఎ పాండురంగకుమారి, జనరల్ మెడిసిన్ విభాగాధిపతి డా? డి. రాధాకృష్ణన్, ఎమర్జన్సీ మెడిసిన్ విభాగాధిపతి డా?వి.యస్.యన్. మూర్తి, ప్రివెంటివ్ అంకాలజీ యూనిట్ సభ్యులు, నర్సింగ్ స్టాఫ్ మరియు




## భారతీయ జనతా పార్టీ సంస్థాగత కమిటీలను పూర్తి చేయాలి

### బిజెపి సంస్థాగత ఎన్నికల ఇంచార్జ్ రమణగోని శంకర్

నల్గొండ జిల్లా వార్త మిర్రర్ ప్రతినిధి (ఏలే భాస్కర్)...స్థానిక బిజెపి కార్యాలయంలో మున్సిపల్ పార్టీ అధ్యక్షులు పందుల సత్యం గౌడ్ అధ్యక్షతన జరిగిన సంస్థాగత ఎన్నికల కార్యశాల కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న యాదాద్రి జిల్లా ఉపాధ్యక్షులు, చండూరు పట్టణ బిజెపి సంస్థాగత ఎన్నికల ఇంచార్జ్ రమణగోని శంకర్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు 15వరకు పూర్తి చేసి 15, 16, 17 తేదీలలో అన్ని బూత్ కమిటీలను పూర్తి చేయాలని సూచించారు. అత్యధిక సంఖ్యలో సభ్యత్వాలను పూర్తి చేసిన సందర్భంగా మున్సిపల్ అధ్యక్షున్ని మరియు వంద సభ్యత్వాలు చేసిన నాయకులను అభినందించారు. క్రియాశీల సభ్యత్వాలు తీసుకుని పటిష్టమైన బూత్ కమిటీలు, పట్టణ కమిటీలను నిర్మాణం చేసుకుని రానున్న మున్సిపల్ ఎన్నికల్లో విజయకేతనం ఎగరవేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సింగిల్ విండో డైరెక్టర్ బోడ ఆంజనేయులు, సభ్యత్వ ప్రముఖ్ భూతరాజు శ్రీహరి, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి దాసోజు బిక్షమాచారి, ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నెపర్తి యాదగిరి, కిసాన్ మోర్చా జిల్లా నాయకులు సామ వెంకట్ రెడ్డి, పార్టీ నాయకులు చెనగాని శేఖర్, కటకం నరేష్, కారింగు విజయ్, చిట్టిప్రోలు వెంకటేశం, మంచుకొండ సాగర్, మోర్చా అధ్యక్షులు గండు శ్రీకాంత్, ఇరిగి కుమార్, రామిశెట్టి, కిరణ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.